ప్రజాశక్తి

శుక్రవారం 7 ఫిబ్రవరి 2025 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా

నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి చోరీల వివరాలు వెల్లడిస్తున్న కృష్ణాజిల్లా ఎస్‌పి గంగాధరరావు; చిత్రంలో స్వాధీనం చేసుకున్న ఆభరణాలు

ఆలయాలే లక్ష్యంగా చోరీలు

- ఇద్దరు దొంగలు అరెస్టు
- ఆభరణాలు స్వాధీనం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ఆలయాలే లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్న నిందితులను కృష్ణాజిల్లా పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా ఎస్‌పి గంగాధరరావు గురువారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ నిందితులు చేసిన చోరీలను వెల్లడించారు. ఎస్‌పి తెలిపిన వివరాల ప్రకారం...ఈనెల 3వ తేదీ అర్ధరాత్రి అవనిగడ్డ నియోజకవర్గం పులిగడ్డ గ్రామంలోని శ్రీ అలివేలుమంగ రాజ్యలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం తాళాన్ని నిందితులు పగలగొట్టి స్వామివారి వెండి కిరీటం, మకర తోరణం, వెండి పూజ వస్తువులు చోరీకి పాల్పడ్డారు. ఫిర్యాదు అందిన వెంటనే దర్యాప్తు ప్రారంభించిన కృష్ణా జిల్లా పోలీసులు సీసీ కెమెరా ఆధారంగా గుంటూరు చెందిన పితా బ్రహ్మానందం, షేక్ హమీద్ అనే నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 16 కిలోల వెండి ఆభరణాలు, బంగారు మంగళసూత్రం, వెండి పూజా వస్తువులు, వెండిని కరిగించే ఆధునిక మిషన్, వారు ఉపయోగించిన కారును స్వాధీనం చేసుకున్నారు. గతంలో అవనిగడ్డ మండలం కొత్తపేట సాయిబాబా గుడి, కోడూరు మండలం ఉల్లిపాలెం గ్రామంలో శ్రీ నారాయణ స్వామి గుడి, మోపిదేవి మండలం టేకుపల్లిలో శ్రీ బాల పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆయాల్లో కూడా వీరు చోరీలకు పాల్పడ్డారు. మీడియా సమావేశంలో అవనిగడ్డ డిఎస్పి టి విద్య, సీఐ యువకుమార్, ఎస్సై కే శ్రీనివాసరావు, కే రాజేష్ పాల్గొన్నారు.

పింఛన్ల వెరిఫికేషన్‌పై రగడ

మచిలీపట్నం కౌన్సిల్‌లో వాగ్వివాదం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): వెరిఫికేషన్ పేరుతో పింఛన్లన్నీ తొలగిస్తూ కూటమి ప్రభుత్వం పేదల ఉసురు పోసు వైకాపా కార్పొరేటర్లు మేకల. సుధాకర్, లంకా సూరిబాబు, జోగి చిరంజీవితో పాటు పలువురు వైసిపి కార్పొరేటర్లు ఆరోపించారు. గత వైసిపి ప్రభుత్వంలో అనర్హులకు పింఛన్లు మంజూరు చేశారని కుటమి ప్రభుత్వానికి రాష్ట్ర వ్యాప్తంగా ఫిర్యాదులు అందడంతో పింఛను వెరిఫికేషన్ కు ప్రభుత్వం ఆదేశించిందని అంతేగానీ అర్హత కలిగిన ఏ ఒక్కరి పెన్షన్ తొలగింపు ఉండదని టీడీపీ కార్పొరేటర్లు రాము ,సమతా కీర్తి, దేవరపల్లి అనితా బదులిచ్చారు. మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ సమావేశం మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన గురువారం నూతన కౌన్సిల్ హాల్లో జరిగింది .తొలుత అజండ ప్రారంభించడానికి మేయర్ అనుమతించగా అంతకంటే ముందు పింఛన్ల వెరిఫికేషన్‌పై చర్చించాలని సమావేశానికి ప్రారంభించడానికి ముందు వైకాపా కార్పొరేటర్లు మేకల సుధాకర్ బాబు తదితరులు మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఎనిమిది నెలల అయిందని ఇప్పటివరకు ఒక్క కొత్త పెన్షన్ మంజూరు చేయకపోగా ఉన్న పెన్షన్లు తీసివేయడా నికే కొత్తగా వెరిఫికేషన్ ప్రారంభించిందని విమర్శించారు. దీంతో ఎంతోమంది పెన్షన్ దారులు తమ పించన్ రద్దు అవుతాయనే ఆందోళన చెందుతున్నారని అసలు కార్పొరేషన్ పరిధిలో ఎన్ని పెన్షన్ లు వెరిఫికేషన్ చేయాలని ప్రభుత్వం ఆదేశించిందో చెప్పాలని, వెరిఫికేషన్ ప్రక్రియ గురించి మేయర్ కైన,డివిజన్ కార్పొరేటర్లు కైనా చెప్పారా మున్సిపల్ అధికారులు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.ఈ ప్రశ్నకు కమిషనర్ బాపిరాజు సమాధానం ఇస్తూ 6 వేల రూపాయలు పింఛన్ తీసుకుంటున్న విభిన్న ప్రతిభావంతులైన 3,184 పెన్షన్లు పరిశీలించాలని ఉత్తర్వులు వచ్చాయని బదులిచ్చారు.

పింఛన్ల వెరిఫికేషన్‌పై ప్రశ్నిస్తున్న కార్పొరేటర్లు; అధ్యక్ష స్థానంలో ఉన్న మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ

ఆన్లైన్ టెండర్లు ఏ విధంగా పిలుస్తారు

రిజైడ్ బడ్జెట్ పెట్టకుండా ఆన్లైన్ టెండర్లు ఏ విధంగా పిలుస్తారని వైసిపి కార్పొరేటర్లు అధికారులను ప్రశ్నించారు. సుమారు 4.38 కోట్లతో 61 పనులకు ఆన్లైన్ టెండర్లు ఎందుకు పిలిచారు. వీటికి నిధులు ఎక్కడ నుండి తీసుకువస్తారు. అసలు కౌన్సిల్ ఆమోదం పొందారా, టెక్నికల్ రిజిస్ట్రార్‌లో నమోదు చేశారా అధికారులు సమాధానం చెప్పాలన్నారు. కమిషనర్ స్పందిస్తూ కమిషనర్‌కున్న అధికారాలను ఉపయోగించి చట్టానికి లోబడి కొన్ని అత్యవసర పనులకు ఈ ఆన్ లైన్ టెండర్లు పిలవడం జరిగిందని వీటికి కార్పొరేషన్ సాధారణ నిధులు నుండి చెల్లించడం జరుగుతుందని బదులిచ్చారు. కోనేరు సెంటర్లో రోడ్లు పగలకొట్టి బయో టాయిలెట్ ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని వైసిపి కార్పొరేటర్లు సమావేశంలో లేవనెత్తారు. ఈ విషయంపై కమిషనర్ సమాధానం ఇస్తూ మంత్రి కొల్లు రవీంద్ర సౌజన్యంతో వీటిని బహుకరించారని, వీటి నిర్వహణకు కార్పొరేషన్ నిధులు వినియోగించడం జరుగుతుందన్నారు. అనంతరం అజెండాలోని రెండు అంశాలతో పాటు టేబుల్ అజెండాలోని అంశాన్ని ఆమోదించారు.

దుర్గగుడి హుండీ ఆదాయం రూ.2.29 కోట్లు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం హుండీ లెక్కింపు గురువారం జరిగింది. నగదు రూ.2 కోట్లా 28 లక్షల 81 వేల 128, కానుకల రూపంలో బంగారం 328 గ్రాములు, వెండి 3.480 కిలోలు వచ్చాయి. విదేశీ కరెన్సీ యుఎస్‌ఎ – 158 డాలర్లు, సౌదీ – 5 రియాల్స్, యుఎఇ – 130 దిర్హామ్స్, కెనడా – 115 డాలర్లు, సింగపూర్ – 55 డాలర్లు, ఇంగ్లాండ్ – 65 పౌండ్లు, ఖతర్ – 1 రియాల్, ఒమన్ – 2000 బైసా, 1 రియాల్, కువైట్ – 30.5 దినార్లు కానుకలుగా వచ్చాయి. ఆలయ ఈవో కె రామచంద్ర మోహన్, డిప్యూటీ ఇఒ ఎం.రత్న రాజు తదితరులు హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఆన్‌లైన్ (ఇ హుండీ) ద్వారా జనవరి 21 నుండి ఫిబ్రవరి 5వ తేదీ వరకు రూ.78,333 ఆదాయం వచ్చింది.

దుర్గగుడి హుండీని లెక్కిస్తున్న సిబ్బంది

వార్త మెయిన్‌లో

ప్రముఖ వైద్యురాలు, సంఘ సేవకులు డాక్టర్ మారు మృతి

నివాళులర్పిస్తున్న డాక్టర్ సమరం, కుటుంబ సభ్యులు

కొండపల్లి మున్సిపల్ పాలన గాడిన పడేనా?

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీని గాడిలో పెట్టే ప్రయత్నం జరుగుతోందని తెలిసింది. పూర్తి స్థాయిలో సిబ్బంది నియామకంతోపాటు పాలనను గాడిలో పెట్టేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. కొండపల్లిని విజయవాడ నగరంలో విలీనం చేస్తారని పుకార్లు షికార్లు చేశాయి. ఇదే సమయంలో కొండపల్లి మున్సిపల్ కమిషనర్లు సైతం తరచుగా మారుతుండడంతో పాలన కుంటుబడింది. ఈనేపథ్యంలో ఇన్చార్జి కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్న రమ్యశ్రీ కొండపల్లి పాలనను గాడిలో పెట్టటానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈక్రమంలో రాష్ట్రంలోని వివిధ మున్సిపాలిటీలను అప్‌గ్రేడ్ చేస్తూ సిబ్బందిని నియమిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ నేపథ్యంలో కొండపల్లి మున్సిపాలిటీకి పది కేటగిరీల్లో 13 మంది సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమిస్తూ ఆదేశాలు వచ్చాయి. దీంతోపాటు కొండపల్లి మున్సిపల్ కౌన్సిల్ కూడా ఏర్పడితే బాగుంటుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. 2021లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కొండపల్లి మున్సిపాలిటీలో ఏ పార్టీకి మెజారిటీ కాలేదు. దీంతో కౌన్సిల్ ఏర్పడలేదు. దీనిపై అప్పట్లో అధికారంలో ఉన్న వైసిపి, ప్రతిపక్షంగా ఉన్న టిడిపి హైకోర్టుకు వెళ్లాయి. అప్పటినుండి కొండపల్లి మున్సిపాలిటీ భవితవ్యం కోర్టులో నలుగుతూనే ఉంది. పాలకవర్గం లేకుండాపోయింది. ఒకపక్క కౌన్సిల్ లేకపోవడం, మరోపక్క సరిపడా సిబ్బందిలేకపోవడంతో పాలన సవ్యంగా సాగడంలేదు. ఎన్నికైన కౌన్సిలర్లు అయోమయస్థితిలోనూ, ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటూ నిరాశలో కొట్టుమిట్టాడుతున్నారు.

WANTED

ప్రజాశక్తి దినపత్రిక

విజయవాడ సిటీ, తిరువూరు, మచిలీపట్నంలలో పనిచేసేందుకు సిబ్బంది కావలెను.

- విజయవాడ సిటీ - మార్కెటింగ్ ఇన్‌ఛార్జి, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు, విలేఖర్లు
- ఎన్‌టిఆర్ జిల్లా - స్టాఫ్ రిపోర్టర్
- తిరువూరు - డివిజన్ కో-ఆర్డినేటర్/మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్
- మచిలీపట్నం - డివిజన్ కో-ఆర్డినేటర్/మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్

ఆకర్షణీయమైన వేతనం, అలవెన్సులు ఇవ్వబడును.

ప్రజాశక్తి భవన్

అమరారెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరుజిల్లా.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్: 94900 99 206

దుర్గమ్మను దర్శించుకున్న అజయ్ జైన్ దంపతులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ దంపతులు గురువారం విజయవాడ కనక దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయ ఉప కార్యనిర్వాహణాధికారి ఎం.రత్న రాజు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వేద పండితులు ఆశీర్వాదం కల్పించి దుర్గమ్మ శేషవస్త్రం, ప్రసాదం, చిత్ర పటం అందజేశారు.

మరణించిన హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - విజయవాడ : హోంగార్డు విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మరణించిన కె.నాగేశ్వరరావు కుటుంబానికి ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు రూ.5 లక్షల చెక్కును అందజేశారు. సిపి కార్యాలయంలో నాగేశ్వరావు భార్యకు సిపి ఈ మొత్తాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిపి కె.జి.వి.సరిత, హోంగార్డు ఆర్ఐ కె.సుధాకర రెడ్డి పాల్గొన్నారు.

చెక్కు అందిస్తున్న సిపి రాజశేఖరబాబు

20 మంది వాహనదారులకు జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ

విజయవాడ 5వ ట్రాఫిక్ పోలీసులు మొత్తం 20 కేసుల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని గురువారం సంబంధిత కోర్టులో హాజరపరిచారు. న్యాయమూర్తి లెనిన్ బాబు ఐదుగురికి ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున, మిగిలిన 15 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా విధించారు.

రోడ్డు భద్రతపై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా గురువారం విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో అజిత్ సింగ్‌నగర్ సిఐ ఐడిఎస్ రాజు, రహదారి భద్రత నిభందనలపై రెడియంట్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం వారు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో విద్యార్థులకు రోడ్డు భద్రతా నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

లయోలాలో 'కెమ్ కాగ్నిజెన్స్'

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆంధ్ర లయోల కళాశాల రసాయనశాస్త్ర విభాగం వారు గురువారం "కెమ్ కాగ్నిజెన్స్-2025" నిర్వహించారు. శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల ప్రధాన అధ్యాపకులు డాక్టర్ ఎస్.కల్పన ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులు రసాయనశాస్త్రంలో ఎలా ముందుకు సాగాలో దిశా నిర్దేశించారు. ఫాదర్ బి.ఆర్ జాన్ (రెక్టర్), వైస్ ప్రిన్సిపాల్ ఫాదర్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్వాలిటేటివ్ ఆర్గానిక్ కాంపౌండ్, ర్యాపిడ్ టైట్రేషన్, డ్రాయింగ్, కార్టూన్, క్విజ్, ఉపన్యాసం, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ కళాశాల, మహిళ సిద్ధార్థ కళాశాల,మేరీ స్టెల్లా, పి బి సిద్ధార్థ , జేఎంజే కళాశాల (తెనాలి) తదితర కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. విజేతలకు వైస్ ప్రిన్సిపాల్ ప్రభుదాస్ బహుమతులు అందజేశారు.

ప్రకటన

మహారాజశ్రీ గౌరవ 2వ అదనపు జిల్లా జడ్జి కోర్టు విజయవాడ
E.P.No.11/2018 O.S.No. 290/2015

Pilla Srinivasa Rao (Died) ...DHR No.1 per...
Pilla Mahalakshmi & 3 others
..... DHR No.2 to 5
VS
Gurram Sreenu & 4 Others
To,
1. Kurmala Sailaja
D/o. Gurram Subbarao
W/o. Kurmala Prem Kumar
2. Bommisetty Sunitha
D/o. Gurram Subbarao W/o. Madhu
Both R/o. D.No.9-76-152,
K.T.Road, Vijayawada-520001

పై నెంబరు E.P లో మీరు శ్రీ కోర్టు వారి ముందు హాజరు అయ్యి మీరు స్వయంగా గానీ లేదా మీ తరపున వకీల్ గారి ద్వారా గానీ హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు ఏమైన ఉన్న యెడల తెలియజేయగలం దులకు మీకు శ్రీ కోర్టు వారి ద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీరువాటిని తీసుకొనకుండగా కాలయాపన చేస్తున్న కారణంగా శ్రీ కోర్టు వారు ది.10-02-2025వ తేదిన మీరు స్వయంగా గానీ లేదా మీ తరపున మీ యొక్క వకీలు గారి ద్వారా గాని ఉ॥10:30 ని॥ లకు హాజరు అయ్యి పై నెంబరు E.P లో మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల తెలియజేయగలందులకు వాయిదా ఉండి ఉన్నవని యీ ప్రకటన ద్వారా మీకు తెలియజేయచున్నాము.

నోట్ : యీ ప్రకటన శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ప్రకటన చేయడమైనది.

ఇట్లు దా॥ కె.వి.రత్నాకర్
అడ్వకేట్
అడ్రస్ : 18-10-34
జీరో లైన్, కేదారేశ్వరపేట,
విజయవాడ-520003
సెల్ నెం. 9849135012

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యాచన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపినస్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **షేక్ నన్నేస** S/o: (లేటు) **మహమ్మద్ హుస్సేన్, వయస్సు:** 53సం॥లు, **నివాసం:** ఇం.నెం. 30-144, నందిగామ పట్టణం మరియు మండలం, యన్.టి.ఆర్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహార మునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 8 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియ జేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: యన్.టి.ఆర్ జిల్లా, నందిగామ సబ్ రిజిస్టారు వారి యిలాకా, నందిగామ మండలం, నందిగామ గ్రామపంచాయితీ ఏరియాలోని నందిగామ పట్టణ తాలూకా ఆర్‌యస్ నెం. 523/3ఎ రులో, ఇ.నెం. 30-144, అసెస్మెంట్ నెం. 1145009407, **డాక్యుమెంట్ :** 1/2025 మనకు హక్కు గల 58 చ॥గ॥ల స్థలమునకు హద్దులు : **తూర్పు:** బి.బి. రోడ్డు, **దక్షిణము :** పాలికెట్టి జ్యోష్న గారి ఆస్థి, **పడమర :** షేక్ మస్తాన్ వలి గారి ఆస్థి, **ఉత్తరము :** దీవి మంగారావు గారి ఆస్థి.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

IN THE COURT OF CIVIL JUDGE (SENIOR DIVISON) NUZVID
E.P. No. 2/2020 in O.S. No. 151/2013

Between :
Pamarthi Nageswara Rao
.... Decree Holder
Vs
Patibandla Srinivasa Chowdary (died)
Patibandla Usha Rani
... Judgement Debtor

సదరు కోర్టువారి ఆదేశాల ప్రకారం దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తులను ది. 12-3-2025 తేదీన ఉదయం 10-30 గం.లకు సదరు కోర్టువారి సమక్షంలో వేలం వేయుటకు గాను కోర్టువారు నిర్ధారించినారు. కావున ఆసక్తి గలవారు పై కోర్టువారి ముందు హాజరై కోర్టువారి యొక్క నియమ నిబంధనల ప్రకారం వేలం నందు పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

ఐటమ్ నెం.1 : పూర్వం కృష్ణాజిల్లా, ఇప్పుడు ఎన్‌టిఆర్. జిల్లా, జిల్లా రిజిస్ట్రారు వారి యిలాకా మైలవరం సబ్ రిజిస్ట్రారు వారి పరిధిలోని మైలవరం మండలం, కుంటముక్కల గ్రామ రీ సర్వే నెం. 227/4సి, 227/5సి నందు ఏక ఖండమైనటువంటి య. 1-78 సెంట్లు భూమికి హద్దులు
తూర్పు:పి.జమలయ్య మరియు నారాయణ గారి భూమి
దక్షిణం : వెంకటేశ్వర్లు వగైరాల భూమి
పడమర : సప్లయ్ పంట కాలువ
ఉత్తరం : జి.బేబి సరోజిని మరియు పి.ఆంజనేయులు గారి భూమి
ఈ నాలుగు హద్దుల మధ్య య 1-78 సెంట్లు భూమి (సాగుభూమి)

ఐటమ్ నెం.2 : పూర్వం కృష్ణాజిల్లా, ఇప్పుడు ఎన్‌టిఆర్. జిల్లా, జిల్లా రిజిస్ట్రారు వారి యిలాకా మైలవరం సబ్ రిజిస్ట్రారు వారి పరిధిలోని మైలవరం మండలం, కుంటముక్కల గ్రామ రీ సర్వే నెం. 214/2 నందు య. 2-50 సెంట్లు భూమికి హద్దులు
తూర్పు : పి.రోశానందం వగైరాల భూమి
దక్షిణం : కె.మాధవరావు వగైరాల భూమి
పడమర : పాత కట్టు కాలవ
ఉత్తరం : లంకా సీతారామమ్మ వగైరాల భూమి
ఈ నాలుగు హద్దుల మధ్య య 2-50 సెంట్ల సాగు భూమి.

మార్టిగేజ్ షరతులకు లోబడి వేలం జరుగును.
డిక్రీ హోల్డరు విలువ రూ.5,00,000/-
వేలం తేది : 12-3-2025
తదుపరి వాయిదా 19-3-2025
కోర్టువారి అనుమతితో
నూజివీడు
ది.03-02-2025

కొణతం చంద్రశేఖరరావు,
డిక్రీహోల్డర్ తరపు న్యాయవాది,
అడ్వకేట్ అండ్ నోటరీ,
కృష్ణలంక, విజయవాడ.
సెల్ : 94405 81994

మహారాజశ్రీ ఎన్‌టిఆర్ జిల్లా, నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
GWOP 04/2024

బిట్వీన్
పెరుగు తిరుపతమ్మ .... పిటీషనర్
మరియు
లేరు .... రెస్పాండెంట్స్

శ్రీ నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో మా క్లెయింట్ అయిన పెరుగు తిరుపతమ్మ, భర్త : వెంకటేశ్వరరావు, తుర్లపాడు గ్రామం, చందర్లపాడు మండలం, ఎన్‌టిఆర్ జిల్లా అను ఈమె ఎస్టఇఆర్ జిల్లా, చందర్లపాడు మండల, తుర్లపాడు గ్రామానికి చెందిన మైనర్లు అయిన 1) దర్సి వెంకట మణికంఠ, 13 సం॥లు, 2) దర్సి శ్రీనాథ్ వయస్సు 10 సం॥లకు గార్డియన్‌గా ఆమెను అపాయింట్ చేయమని శ్రీ నందిగామ 16వ జిల్లా జడ్జి కోర్టు నందు గార్డియన్ ఓ.పి. నెం. 4/2024గా కేసు వేసినారు. పై నెంబరు గల కేసు శ్రీ నందిగామ 16వ జిల్లాజడ్జి కోర్టు నందు ది. 7-2-2025న వాయిదా వున్నది. దానిపైన ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు వున్న యెడల శ్రీ 16వ జిల్లా జడ్జి కోర్టు నందిగామ నందు ది. 7-2-2025 తేదీ ఉదయం 10-30 గం.లకు మీరు గానీ మీ ప్లీడరుగారి ద్వారా గానీ హాజరు అవగలరని తెలియజేస్తున్నాము. లేనియెడల మీ పరోక్షమున మీపై కేసు పిటీషనరుకు అనుకూలంగా తీర్పు ఇవ్వబడును.

(బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్)
నందిగామ, **ఇట్లు**
ది.4-2-2025 **బొందలపాటి రామకృష్ణారావు,**
న్యాయవాది, నందిగామ.
సెల్ : 99127 31242

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 9వ అదనపు జిల్లాజడ్జి వారి కోర్టులో
A.S. No. 10/2024

బిట్వీన్ :
నట్ల సర్వాయుడు & మరియొకరు ... అప్పెల్లెంట్స్
మరియు
అత్తిలి ఉమామహేశ్వరి @ ఉమ & అదర్స్
.... రెస్పాండెంట్స్

To, **రెస్పాండెంట్స్ 5, 9 :**
R5) (పైసింగ తారక రామారావు S/o. (లేటు) దశరధరాముడు, R/o. డోర్‌నెం. 42-11-27, గంగానమ్మ గుడి దగ్గర, సింగ్ నగర్, విజయవాడ-520015.
R9) తమ్ము రామకుమారి @ బేబి W/o. (లేటు) ప్రసాద్, R/o. బ్లాక్ నెం.122, డోర్ నెం.SF6, జక్కంపూడి కాలనీ, విజయవాడ - 520012.

పై నెంబరు అప్పీలులో 5, 9 రెస్పాండెంట్లు అయిన మీ హాజరు నిమిత్తం ది. 24-02-2025నకు వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం గం॥ 10-30 ని॥లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించ బడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి వుత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 24-02-2025
మచిలీపట్నం
ది.06-02-2025

Y.U.S.V.V. సుబ్బారావు
అప్పెల్లెంట్స్ తరపున న్యాయవాది
మచిలీపట్నం.

మహారాజశ్రీ ఫ్యామిలి కోర్టు మరియు 7వ అదనపు జిల్లా జడ్జి : ఏలూరు
FCOP : 102/2024

బిట్వీన్ :
పర్రె @ గోవాడ లీనా హెప్సిబా ...పిటీషనర్
మరియు
పర్రె సతీష్‌బాబు ...రెస్పాండెంట్

పిటీషనర్/వాది దాఖలు చేసిన పబ్లికేషన్

పై నెంబరు గల ఫ్యామిలీ కోర్టు ఒరిజినల్ పిటిషన్ రెస్పాండెంట్ పర్రె సతీష్-బాబు S/o.ప్రసాదరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్, శారదా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, నూజీవీడు, R/o.ఆనందపురం, చింతా ఒగిరాల ఉయ్యూరు మండలం, కృష్ణా జిల్లా అనువారికి ది.**17-02-2025** తేది ఉదయం గం.10.30 ని॥లకు పైకోర్టులో స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి తమ ఆక్షేపణలు తెలియపర్చుకొనవచ్చు. లేనిఎడల సదరు పిటీషను తమ పరోక్షమందు విచారించి తీర్మానం చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

పెదపాటి జాన్సన్
బూరుగు సుదర్శనరావు
అడ్వకేట్స్, ఏలూరు.

సర్టిఫికెట్లు పోయినవి

ఎన్టీఆర్ జిల్లా, కంచికచర్ల మండలం, కంచికచర్ల గ్రామానికి చెందిన జిల్లేపల్లి రమేష్ బాబు (తండ్రి) సుదర్శనం కు చెందిన ఎడ్యు కేషన్ సర్టిఫికెట్లు పోయినవి. బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ 2001 లో జారీ చేసిన పదవ తరగతి మార్కుల లిస్టు. NM 482717, ఆంధ్రప్రదేశ్ పారా మెడికల్ బోర్డు జారీ చేసిన 1890 & 27-09-08 సర్టిఫికెట్, No & Date 1890 ఆయన మార్కుల లిస్టు, అలాగే ఆంధ్రప్రదేశ్ పారా మెడికల్ బోర్డు జారీచేసిన Registration No 13885/MLT/APPML3 సర్టిఫికెట్లు పోయినవి. ది. 28. 01. 2025 వ తేదిన సర్టిఫికెట్లు జిరాక్స్ కాపీల కోసం. కంచికచర్ల లో ఇంటి నుండి బైక్ బస్టాండ్ వైపుకు వస్తుండగా, బైక్ కవర్ లో ఉంచిన పైన పేర్కొన్న సర్టిఫికెట్ల కవర్ మార్గమధ్యలో జారి పోయింది. పై పేరుతో గల సర్టిఫికెట్లు ఎవరికైనా దొరికితే 9550867321 నెంబర్ కు సమాచారం అందించగలరు.

IN THE COURT OF THE III rd ADDL JUNIOR CIVIL JUDGE, AT MACHILIPATNAM
O.S NO; 419 /2023

Between;-
Vasana Vijayananda Kalyana Srinivas Kumar ....Plaintiff
AND
Vasana Satyanarayana and 9 Others ..Defendants

Defendant NO 3
3) Vasana Naga Jyothi daughter of late Narasimha Rao,Hindu,age about 36 years, resident of D.NO:20/587-A, Behind Collector bungla, Lakshmanarao puram, Machilipatnam, Krishna Dist.
Defendant NO 7
7) Achutha Srilakshmi daughter of late Vasana @ Achutha Krishna Kumari, Hindu, age about 36 years, resident of D.NO:20/583-20, Behind Collector bungla, Lakshmanarao puram, Machilipatnam, Krishna Dist.
Defendant NO 8
8) Achutha Gopi son of lateVasana @ Achutha Krishna Kumari,Hindu,age about 36 years, resident of D.NO:20/583-20, Behind Collector bungla, Lakshmana rao puram, Machilipatnam, Krishna Dist.

Whereas above suit is posted to on 20.02.2025 for your appearance,so you shall appear on 20.02.2025 at about 10.30 am either by imperson or through your pleader or Advocate before the Hon'ble court,otherwise the court decided the matter in your absence, as if you fail to appear I.e ex-party Order may be order. It is for your notice.
Machilipatnam,
06.02.2025.

By order of court
K.Srimannarayana Murthy,
L.Krupamani,
Advocates
16/448, Machavaram Mettu,
Machilipatnam.
Cell : 9346312022.

IN THE COURT OF THE IInd ADDL JUNIOR CIVIL JUDGE, AT MACHILIPATNAM
I.A NO; 361/2023 IN OS NO; 563 /2023

Between;-
Veligarapu Ramesh ...Petitioner/Plaintiff
AND
Pattapu Divya Jyothi and 2 Others
..... .Respondents/Defendants

Respondents/Defendants
1)Pattapu Divya Jyothi wife of late Mangeswara Rao, Hindu, age about 46 years, resident of D.NO:7-128, P.S.R Colony, Ramavarappadu, Vijayawada, N.T.R Dist.
2) Pattapu Jahnavi daughter of late Mangeswara Rao,Hindu,age about 22 years, resident of D.NO:7-128, P.S.R Colony, Ramavarappadu, Vijayawada, N.T.R Dist.
3)Pattapu Divya Jyothi wife of late Mangeswara Rao,Hindu,age, about 46 years, resident of D.NO:7-128, P.S.R Colony, Ramavarappadu, Vijayawada, N.T.R Dist.

Whereas above suit is posted to on 17.02.2025 for your appearance,so you shall appear on 17.02.2025 at about 10.30 am either by imperson or through your pleader or Advocate before the Hon'ble court, otherwise the court decided the matter in your absence, as if you fail to appear I.e ex-party Order may be order. It is for your notice.
Machilipatnam,
06.02.2025.

By order of court
K.Srimannarayana Murthy,
L.Krupamani,
Advocates
16/448, Machavaram Mettu,
Machilipatnam.
Cell : 9346312022.

IN THE COURT OF THE II nd ADDL JUNIOR CIVIL JUDGE, AT MACHILIPATNAM
O.S NO: 563 /2023

Between;-
Veligarapu Ramesh .....Plaintiff
AND
Pattapu Divya Jyothi and 2 Others
..Defendants

Defendants
1)Pattapu Divya Jyothi wife of late Mangeswara Rao, Hindu, age about 46 years, resident of D.NO:7-128, P.S.R Colony, Ramavarappadu, Vijayawada, N.T.R Dist.
2) Pattapu Jahnavi daughter of late Mangeswara Rao,Hindu,age about 22 years, resident of D.NO:7-128, P.S.R Colony, Ramavarappadu, Vijayawada, N.T.R Dist.
3)Pattapu Divya Jyothi wife of late Mangeswara Rao,Hindu,age, about 46 years, resident of D.NO:7-128, P.S.R Colony, Ramavarappadu, Vijayawada, N.T.R Dist.

Whereas above suit is posted to on 17.02.2025 for your appearance,so you shall appear on 17.02.2025 at about 10.30 am either by imperson or through your pleader or Advocate before the Hon'ble court, otherwise the court decided the matter in your absence,as if you fail to appear I.e ex-party Order may be order. It is for your notice.
Machilipatnam,
06.02.2025.

By order of court
K.Srimannarayana Murthy,
L.Krupamani,
Advocates
16/448, Machavaram Mettu,
Machilipatnam.
Cell : 9346312022.

గ్రిగ్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

జనవరి 23, 24, 25, తేదీలలో బాలురకు అలాగే 30,31 తేదీలలో బాలికలకు నిర్వహించిన 84 వ గ్రిగ్ మెమోరియల్ ఆటల పోటీలలో ప్రతిభ కనబరచిన ఎస్ఎస్ఎన్జి మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులను ప్రధాన ఉపాధ్యాయురాలు జిపి రత్నప్రభ అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సబ్ జూనియర్స్ బాలుర వాలీ బాల్ విన్నర్స్ ,సబ్ జూనియర్స్ చెస్ రన్నర్స్ బాలికల విభాగంలో సీనియర్ వాలీ బాల్ విన్నర్స్,సబ్ సీనియర్ ఖో ఖో బాలికలు విన్నర్స్ ,సబ్ సీనియర్ బాలిక చెస్ విన్నర్స్ తో సెంట్రల్ జోన్ కి ప్రవేశించారని తెలిపారు. అదే విధంగా ఫిబ్రవరి 4, 5, 6 తారీకులలో ఘంటసాల మండలం జెడ్ పి హెచ్ ఎస్ గోగినేని పాలెం బాలుర విభాగంలో కృష్ణా జిల్లా సెంట్రల్ జోన్ నిర్వహించిన దానిలో జూనియర్ వాలీ బాల్ రన్నర్స్‌గా కృష్ణా జిల్లా జూనియర్ బాలుర చెస్‌లో రన్నర్స్‌గా గిలకలదిండిని జిల్లాస్థాయి లో నిలబెట్టిన పార్ట్ టైమ్ పిఈటి లేళ్ల అశోక్, అంకాని శేషుబాబుకి పిల్లలను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు.

క్షుద్రపూజలు చేస్తామని బెదిరిస్తున్న ముఠా అరెస్ట్

ప్రజాశక్తి-ఉయ్యూరు: క్షుద్రపూజలు చేసి మీకు గిట్టని వారు, మీప్రత్యర్థులను చంపుతామని మోసం చేసి భయపెట్టే ముగ్గురు వ్యక్తుల ముఠాను ఉయ్యూరు రూరల్ పోలీసులు గురువారం అరె స్ట్ చేసినట్టు కంకిపాడు సీఐ జె మురళీకృష్ణ తెలిపారు. రూరల్ పోలీసు స్టేషన్లో గురు వారం విలేకరుల సమావేశంలో ముగ్గురు నిందితులను ప్రవేశపెట్టారు. ఆయన తెలి పిన వివరాల ప్రకారం చినఓగిరాల గ్రామానికి చెందిన పాలడుగు శివజ్యోతి 2021 సం వత్సరంలో వైసీపీ తరపున గ్రామసర్పంచ్గా పోటీచేసి టీడీపీ తరపున పోటీచేసిన అ భ్యర్థిని చేతిలో పరాజయం పొంది రాజకీయంగా తనకు ఎదురువస్తున్నారనే కక్షతో క్షుద్రపూజల ద్వారా తనతో పాటు మరికొందరిని అడ్డుతొలగించుకోవాలని కుట్రపన్ని కొం దరితో క్షుద్రపూజలు చేయించిదని మండల టీడీపీ అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఆమేర జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు, గన్నవ రం డీఎస్పీ సీహెచ్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో తన నిర్దేశకత్వంలో ఎస్సై సురేశ్ బాబు సిబ్బంది రెండు బందాలుగా ఏర్పడి ధర్యాప్తులో భాగంగా సాంకేతిక కోణంలో కాల్ రికార్డింగ్, ఫోటోలు, వీడియోలు సేకరించి యనమలకుదురుకు చెందిన లంకే

మణికం ఠ, పెనమలూరు పాత ఎస్సీకాలనీకి చెందిన జంపన విజయ్ కుమార్, చినఓగిరాలకు చెందిన చిట్టినేని హరనాథ్ బాబు అరెస్ట్ చేసి వారి వద్దనుంచి క్షుద్రపూజలకు ఉపయో గించే రెండు చెక్క బొమ్మలు, సులేమాని రాయి, స్వాధీనపరచుకున్నట్టు తెలిపారు. బాధలు, ఇబ్బందులు పోగోడతామని, సంపద వచ్చే విదంగా పూజలు చేస్తామని, వారివద్ద శక్తులు ఉన్నటువంటి రాయి, లోహపు పాత్రతు ద్వారా రైస్ పుల్లింగ్ చేస్తామని నమ్మబలికి డబ్బుగుంజుతారని మూఢనమ్మకంతో వారిని నమ్మి డబ్బులు పోగొట్టుకోవద్దని సీఐ విజ్ఞప్తి చేశారు.

అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ నిఘా

ప్రజాశక్తి-ఘంటసాల: జూద కార్యకలాపాలు, బహిరంగ మద్యపానం ఎక్కడ జరిగినా డ్రోన్ టెక్నాలజీతో పసిగడతామని, ఇలాంటి కార్యక్రమాలను ఉపేక్షించేది లేదని ఘంటసాల ఎస్సై ప్రతాపరెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు ఆదేశాల మేరకు ఘంటసాల పోలీస్ స్టేషన్ పరిధిలోని కొడాలి, శ్రీకాకుళం, లంకపల్లి గ్రామ శివారు ప్రాంతాలలో రహస్యంగా పేకాట, కోడి పందేలు, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించు ప్రాంతాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించడానికి అవకాశం ఉన్న ప్రాంతాలను జిల్లా పోలీస్ యంత్రాంగం డ్రోన్ కెమెరాల సహాయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఘంటసాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలను గమనించిన వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

పంటలను పరిశీలిస్తున్న అధికారులు

మినుము సాగులో సస్యరక్షణ చర్యలు కీలకం

ప్రజాశక్తి-మోపిదేవి: కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల శాస్త్రవేత్తలు డా. సుధా రాణి, డా. రేవతి డా. వెంకట లక్ష్మీ గురువారం మోపిదేవి మండలం లోని శివరామపురం, వెంకటాపురం గ్రామాలలో మినుము పంటను పరిశీలించారు.ప్రస్తుత కాలంలో మినుము పంటను కాండం గజ్జి తెగులు ఆశించి నష్టపరుస్తుందని, మొక్కలు వడలి చనిపోతున్నాయని తెలిపారు. నీటి తడి అందిన తర్వాత మొక్కలు చనిపోయి తెగులు వ్యాప్తి ఎక్కువ అవుతుందని, దీని నివారణకు మెటలాక్సిల్ం మాంకోజెబ్ మందును 300 గ్రా. లేదా టెబ్యుకొనజోల్ 300 మీ.లీ ఎకరానికి చొప్పున నేల తడిచేలా పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఆకులపైన పిచికారీ చేసుకుంటే ఈ తెగులు ఉధృతి తగ్గదని తప్పనిసరిగా నేలను మందుతో తడపాలని సూచించారు తద్వారా సిలీంద్రం వ్యాప్తి తగ్గుతుందని సుధా రాణి వివరించారు మినుము పంటలో పొగాకు లద్దె పురుగు మరియు పూత పురుగు ఉధృతి కూడా అధికంగా గమినిస్తున్నామని, దీని నివారణకు వేప సంబంధిత మందులను (1500 పిపిఎం) ఎకరానికి ఒక లీటరు చొప్పున పిచికారీ చేసుకోవాలని సూచించారు. తద్వారా తల్లి పురుగు గుడ్లు పెట్టకుండా, పెట్టిన గుడ్లు పొదగకుండా పిల్ల పురుగుల ఉధత్తి తగ్గించుకోవచ్చు అని తెలియచేసారు. పురుగు ఉధతి అధికంగా ఉన్నప్పుడు స్పైనోసాడ్ 60 మి. లీ లేదా క్లోరాంట్రనిలిప్రోల్ 60 మి. లీ లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 80 గ్రా. ఎకరానికి పిచికారీ చేసుకోవాలని వివరించారు. రైతులు అధిక దిగుబడులు సాధించాలంటే మేలైన సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు.

కెఎల్‌యును సందర్శించిన అమెరికాకు బృందం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్: అమెరికాకు చెందిన యూనివర్శిటీ ఆఫ్ మిస్సౌరీ-కాన్సాస్ సిటీ, యుఎస్ఎ స్కూల్ ఆఫ్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ డీన్ డాక్టర్ కెవిన్ జెడ్ ట్రూమాన్ మరియు అంతర్జాతీయ సంభందాల డైరెక్టర్ డాక్టర్ మార్క్ డాలీ, యుఎస్ఎ లోని సౌత్ ఆసియా ఇంటర్నేషనల్ మేనేజర్ దీపికా పుకాన్ వారి బంద సభ్యులు గురువారం నాడు స్థానిక వడ్డేశ్వరంలోని కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీని సందర్శించారు. యూనివర్శిటీ ఆఫ్ మిస్సౌరీ-కాన్సాస్ సిటీ, యుఎస్ఎ లోని సౌత్ ఆసియా ఇంటర్నేషనల్ మేనేజర్ దీపికా పుకాన్‌తో అనుబంధించబడిన స్కూల్ ఆఫ్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ డీన్ డాక్టర్ కెవిన్ జెడ్ ట్రూమాన్ మరియు అంతర్జాతీయ సంభందాల డైరెక్టర్ డాక్టర్ మార్క్ డాలీ, కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీని సందర్శించిన వారిలో ఉన్నారు. అనంతరం వారు కెఎల్ యూనివర్శిటీతో తమ యూనివర్శిటీకి ఉన్న దశాబ్ద కాలం నాటి ఒప్పందాలను మరో ఐదేళ్లకు పొడిగిస్తూ అవగాహనా ఒప్పందం కుదుర్చుకుని ఒప్పంద పత్రాల పైన ఇరు యూనివర్శిటీల ప్రతినిధులు సంతకాలు చేసి పత్రాలను మార్చుకున్నట్లు కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ అంతర్జాతీయ సంభంధాల డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు యూనివర్శిటీల బందాలు కలిసి వివిద అంశాలపైన జరుపుతున్న పరిశోధనల సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై చర్చలు జరిపినట్లు తెలిపారు. తక్షణమే అమలులోకి వచ్చేలా రెండు యూనివర్శిటీల కార్యక్రమాలను ప్రారంభించడం ద్వారా కెఎల్ వర్శిటీలో 2వ లేదా 3వ సంవత్సరంలో చదువుతున్న విద్యార్థులను అమెరికాలోని యూనివర్శిటీ ఆఫ్ మిస్సౌరీ-కాన్సాస్ సిటీ, యుఎస్ఎ కు పంపడంతో పాటు అక్కడ చదువుతున్న విద్యార్థులను కెఎల్ యూనివర్శిటీకి పంపడం వంటి విద్యార్థుల మార్పిడి తక్షణమే అమలులోకి వచ్చేలా ఒప్పందం కుదిరిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెఎల్ యు అంతర్జాతీయ సంభందాల డీన్ డాక్టర్ ఎం. కిషోర్ బాబు, డైరెక్టర్ విజయ్ మారుతి, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

10న జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం

ఎన్టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ : జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈనెల 10న అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలు, కరపత్రాలను కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్రతో కలిసి ఆవిష్కరించారు. వైద్య ఆరోగ్యం, పంచాయతీరాజ్, మునిసిపల్ తదితర శాఖల జిల్లాస్థాయి అధికారులతో నేరుగా, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లతో వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నులి పురుగులు ఉన్న పిల్లలు, కిశోర బాలల్లో రక్తహీనత, పోషకాల లోపం ఏర్పడుతుందన్నారు. 1-19 ఏళ్ల వయసు వారందరికీ అల్బెండజోల్ మాత్రలు పంపిణీ జరుగుతుందని తెలిపారు. 1-2 సంవత్సరాల చిన్నారులకు సగం మాత్ర (200 మి.గ్రా.), ఆపైన 19 ఏళ్ల వయసు వరకు ఒక మాత్ర (400 మి.గా.) ఇవ్వాల్సి ఉంటుందని వివరించారు. ఈసమావేశంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జెడ్‌పీ సీఈవో కె.కన్నమ నాయుడు, డీసీహెచ్ఎస్ బీసీకే నాయక్, డీపీవో పి.లావణ్య కుమారి, డీఈవో యూవీ సుబ్బారావు, ఐసీడీఎస్ పీడీ డి.శ్రీలక్ష్మి, జిల్లా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం అధికారి, ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ డా. మాధవి నాయుడుతో పాటు ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం

ప్రజాశక్తి-ఉంగుటూరు: ప్రమాదాల నివారణకు వాహన చోదకులు సహకరించాలని ఆత్కూరు ఎస్సై చావా సురేష్ కోరారు. రోడ్డు భద్రతా మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాల పరిధిలో వాహన తనికీలు నిర్వహించి హెల్మెట్ , డ్రైవింగ్ లైసెన్స్ లేనివారిని గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించే సందర్భంలో ఎస్సై సురేష్ మాట్లాడుతూ మార్చి ఒకటో తారీకు నుండి అమలు లోకి రాబోతున్న కొత్త మోటార్ వాహన చట్టం లోని నిబంధనల ప్రకారం జరిమానాలు, శిక్షల వల్ల తీవ్రమైన పరిణామాలు ఉంటాయి అని దానిని గమనించి బాధ్యత గా అన్నిరకాల నిబంధనల ను తూచా తప్పకుండా పాటించడం ద్వారా ప్రమాదాలు నిలువరించుటకు సహకరించిన వారవుతారన్నారు.

టిడిపి దాడులను అరికట్టాలని జనసేన దీక్ష

ప్రజాశక్తి-గూడూరు: గూడూరు టీడీపీ మండల అధ్యక్షుడు పోతన స్వామి నాయుడు జనసేన కార్యకర్తలపై చేసిన దౌర్జన్యాలను ఖండిస్తూ గూడూరు మండల జనసేన నాయకులు గురువారం శారదాయిపేట నిరాహార దీక్ష చేపట్టారు. జనసేన మండల జనరల్ సెక్రటరీ సంతోష్‌పై దుర్భాషలాడిన పోతన స్వామి నాయుడిపై అధిష్ఠానం చర్యలు తీసుకునే వరకు దీక్ష విరమించమని బైఠాయించారు. పెడన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో దీక్ష విరమించారు. జనసేన నాయకులు బత్తిన హరిరామ్, కొరియర్ శ్రీనుతో పాటు పలువురు జనసేన నాయకులు దీక్షా శిబిరం వద్దకు చేరుకుని సంతోష్‌కు సంఘీభావం తెలిపారు.

విద్యార్థులకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం: గొల్లనపల్లి ఉన్నత పాఠశాలలో గత పదో తరగతిలో ఉత్తమ మార్కులు తెచ్చుకున్న ముగ్గురు విద్యార్థులకు పూర్వ విద్యార్థి చిట్టినేని పూర్ణచంద్రరావు నగదు బహుమతులు గురువారం అందజేశారు. ఆయన తన తరగతి మిత్రులతో కలిసి ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయబోతున్న 70 మంది విద్యార్థులకు పరీక్ష అట్టలు, సర్టిఫికెట్లు పెట్టుకునే ఫైళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కొల్లి సత్య జగదీశ్వరావు మాట్లాడుతూ... పూర్ణ చంద్రరావు గత 15 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా వితరణ చేస్తున్నారని అన్నారు. వచ్చే ఏడాది నుంచి 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకూ ప్రతి తరగతి లో ఉత్తమ మార్కులు తెచ్చుకునే విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ నగదు బహుమతులు ఇవ్వనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ కొలుసు రాంబాబు పూర్వ విద్యార్థులు భానుమతి, చిట్టినేని లక్ష్మీ, తమ్మిశెట్టి రఘుబాబు, గణపవర వెంకయ్య, యనమదల సుబ్బారావు బొబ్బా వెంకటరత్నం, తమ్మిశెట్టి మురళీ కృష్ణ, కంభంపాటి శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాస్, యు. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఉచిత నేత్ర వైద్య శిబిరం

విజయవాడ రూరల్ : విజయవాడరూరల్ మండలం కె.తాడేపల్లి గ్రామంలో అయాన్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరని కె.తాడేపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి దుర్గా ప్రసాద్ ప్రారంభించారు. హాస్పటల్ గౌరవ అధ్యక్షులు వావిలాల రజనీకాంత్ శర్మ ఈ శిబిరాన్ని పర్యవేక్షించారు. ఈ శిబిరంలో 142 మందికి ఉచిత కంటి వైద్యం చేసి అవసరమైనవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ డాక్టర్ బషీర్ అహ్మద్, అక్బర్, చందు, షభీర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షకు హాజరైన విద్యార్థులు

ప్రజ్ఞా వికాసం మోడల్ పరీక్ష

ప్రజాశక్తి - మైలవరం : మండలంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ప్రజ్ఞ వికాసం మోడల్ పరీక్షకు వివిధ ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 500 మంది హాజరయ్యారు. పరీక్ష పేపరును ప్రముఖ విద్యావేత్త ప్రస్తుతం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ఆధ్వర్యంలో రూపొందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యురాలు కావ్య, రూహానా, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు శశి, మధుబాబు, వినయ్ , రాజేష్, ఈ పరీక్షను నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు 10వ తరగతి నుండి పోటీ పరీక్షల అవగాహన కల్పించడానికి ప్రజ్ఞ వికాసం మోడల్ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు.

వ్యవసాయ నీటి కుంటలు ఏర్పాటు

ప్రజాశక్తి - తిరువూరు : మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద అమృత్ సరోవర్ పథకం ద్వారా భూగర్భ జలాల నిల్వ సామర్థ్యం కలిగిన వ్యవసాయ నీటి కుంటలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆ పథకం రాష్ట్ర డైరెక్టర్ షణ్ముక్ కుమార్, అడిషనల్ కమిషనర్ శివ ప్రసాద్ తెలిపారు. ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా కాకర్ల రిజర్వు ఫారెస్ట్‌లో ఎకరం విస్తీర్ణంలో ఉపాధి కూలీలు 21 లక్షల లీటర్ల నీరు నిల్వ ఉండే సామర్థ్యంతో నిర్మించిన నీటి కుంట(పారమ్ పాండ్)ను ఆ ఇద్దరు నాయకత్వంలో రాష్ట్రంలోని 20 జిల్లాలకు చెందిన డ్వామా (జిల్లా గ్రామీణ నీటి యాజమాన్య సంస్థ) పీడీల బృందం గురువారం పరిశీలించింది. ఈ సందర్భంగా షణ్ముక్ కుమార్, శివ ప్రసాద్ మాట్లాడుతూ ఈ ఉపాధిహామీ పనుల ద్వారా నీటి సామర్థ్యం పెంచటమే కాకుండా ప్రతి నిరుపేదకు ఉపాధి కలుగుతుందన్నారు. ప్రతి నిరుద్యోగికి ఉపాధి హామీ ద్వారా పనులను కల్పించినట్లు తెలిపారు. ఫారం పాండ్ నిర్మాణం అద్భుతంగా ఉందని ఉపాధి పథకం ఎపిఒ మున్నీని, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లను అభినందించారు. అంతకుముందు ఈ పథకం కింద ముష్టికుంట్లలో నిర్మించిన కమ్యూనిటీ సోక ఫిట్లను, ఇంకుడు కుంటను, లక్ష్మీపురంలో చేపల చెరువును బృందం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసింది.

లక్ష్మణరావు గెలుపు కోరుతూ ప్రచారం

వీరులపాడులో ప్రచారం చేస్తున్న దృశ్యం

విజయవాడలో ప్రచారం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - విజయవాడ :
కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి సభ్యులుగా ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపక, పెన్షనర్లు, కార్మిక ప్రజా సంఘాల బలపరుస్తున్న పి.డి.ఎఫ్ బలపరిచిన ఉద్యమ అభ్యర్థి కె.ఎస్.లక్ష్మణరావును గెలిపించాలని కోరుతూ గురువారం న్యూ రాజీవ్ నగర్ మాస్టర్ మైండ్ స్కూలు వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు మాట్లాడుతూ శాసనమండలిలో ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం గొంతెత్తి మాట్లాడిన వ్యక్తి కె.ఎస్.లక్ష్మణరావును ఫిబ్రవరి 27న జరిగే ఓటింగ్‌లో పెద్ద సంఖ్యలో గ్రాడ్యుయేట్ ఓటర్లు పాల్గొని ప్రథమ ప్రాధాన్య ఓటు 1 పై వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సిహెచ్.శ్రీనివాస్, పి.వెంకట రెడ్డి, బొంగు రాంబాబు, జల్లా నాగరాజు గ్రాడ్యుట్స్ ఓటర్లు పాల్గొన్నారు.
జగ్గయ్యపేట : కెఎస్.లక్ష్మణరావును గెలిపించాలని కోరుతూ మండలంలోని తక్కెళ్ళపాడు, అనుమంచిపల్లి, బలుసుపాడు, బూదవాడ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌సిహెచ్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నాయకులు ఆయా గ్రామాల్లో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ 2007లో శాసనమండలి తిరిగి పునరుద్ధరించిన తర్వాత ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల నుండి ఏడుగురు స్వతంత్ర అభ్యర్థులుగా గెలుపొంది (పిడిఎఫ్)గా ఏర్పడి వివిధ తరగతుల సమస్యలపై పనిచేశారన్నారు. ఇప్పటివరకు 13 మంది పిడిఎఫ్ ఎమ్మెల్సీలుగా ఎన్నికై నిబద్ధతతో, రాజ్యాంగ విలువలతో కృషి కొనసాగించారన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, ప్రజా సంఘాలు బలపరిచిన లక్ష్మణరావును గెలిపించాలని కోరారు. ప్రజాసంఘాల నాయకులు కోటా రవి, షేక్ గౌస్ మియా, కాకనబోయిన వెంకటేశ్వరరావు, దంతాల నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు. **వీరుపాడు :** మండలంలో జుజ్జూరు, అల్లూరు, చట్టన్నవరం, చౌటపల్లి, వీరులపాడు గ్రామాల్లో లక్ష్మణరావుకు ఓటు వేయాలని ఓటర్లను, విద్యా సంస్థల అధినేతలను కలుసుకుంటూ పర్యటించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు చాట్ల.రవి, గడ్డం.ప్రభాకర్, లక్ష్మణ్,షేక్.లాల్ అహ్మద్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిలో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో బార్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.శోభరాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు, వృద్ధుల, బాలలకు సంబంధించిన చట్టాలపై, బాలవివాహాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎం.ఆంజనేయులు, కె.రత్నబాబు, పారా లీగల్ వాలంటీర్లు నరేష్, యమ్.మురళి, రవితేజ, యన్.నాగ కుమారి, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శోభరాణి

ఎస్‌టియు మండల నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :
రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్‌టివి) ఇబ్రహీంపట్నం మండల శాఖ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి జిల్లా అధ్యక్షులు వేముల బిక్షమయ్య నియామక పత్రాన్ని అందజేశారు. జిఎస్ గోపాలకృష్ణుని మండల అధ్యక్షులుగా, ఎ.ప్రమీలను ప్రధాన కార్యదర్శిగా, డి.ఎలీషా రాజు గౌరవాధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: సిఐ

ప్రజాశక్తి - గంపలగూడెం : రోజురోజుకు పేట్రేగిపోతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తిరువూరు సిఐ గిరిబాబు తెలిపారు. నేరాలను అరికట్టే దానిలో భాగంగా గ్రామ గ్రామాన పర్యటించి ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం రాత్రి గంపలగూడెం-తోట మూల, గాదవారిగూడెం గ్రామాల్లో పర్యటించి సదస్సులు నిర్వహించారు. స్థానిక ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సదస్సుల్లో సిఐ గిరిబాబు మాట్లాడుతూ సంబంధిత సమస్యలు ఎదురైనప్పుడు హెల్ప్‌లైన్ నెంబర్లను సంప్రదించాలని వివరించారు. గ్రామాల్లో సిసి కెమెరాలు తప్పనిసరిగా వాడుకుంటే నేరాలను నియంత్రించే అవకాశం మెండుగా ఉంటుందన్నారు. వీటి ఏర్పాటుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రమేష్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న సిఐ గిరిబాబు

సిఒఇలో ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్ దరఖాస్తులు

ప్రజాశక్తి విస్సన్నపేట : కొండపర్వ గ్రామం ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల (బాలికల) ప్రతిభ కళాశాల, పాఠశాలలో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమైనట్లు కన్వీనర్, ప్రిన్సిపల్ జి.ప్రసూన, ఎస్.వాణి తెలిపారు. ప్రతిభ కళాశాల 2025-26 విద్యా సంవత్సరం గానూ జిల్లా సిఒఇలో ప్రవేశ పరీక్ష ద్వారా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపిసి, బైపిసి గ్రూపుల్లో చేరేందుకు, 8వ తరగతికి చేరేందుకు 3వ తేదీ నుంచి ఆన్‌లైన్ దరఖా స్తులు ప్రారంభమైనట్లు తెలిపారు. గుంటూరు జిల్లా తాడేపల్లి గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ కార్యదర్శి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభించినట్లు తెలిపారు.

రోడ్డు భద్రతపై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా గురువారం భవానీపురం ఎస్‌డిఎంవైఆర్ఆర్ హైస్కూల్‌లో ట్రాఫిక్ మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్ యాజమాన్యం, వీడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన క్రమంలో ఒకటో ట్రాఫిక్ ఆర్ఎస్ఐ పి.శివరామ కృష్ణ పాల్గొని రహదారి భద్రత నియమాల గురించి అవగాహన కల్పించారు. వేగ పరిమితి, ప్రవేశం నిషిద్ధం, పార్కింగ్ నిషేధం, వాహన పార్కింగ్ ప్రదేశం, ఇతర సమాచార సూచిక బోర్డులను అనుసరించి సురక్షితముగా వాహనములు నడపాలని తెలిపారు.

జుజ్జూరులో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - వీరులపాడు :
జుజ్జూరు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న డ్రైనేజీ, పారిశుధ్య పనులు పెద్ద ఎత్తున చేపట్టారు. గ్రామంలో రోడ్లపై చెత్తయకుండా, మురికి నీరు రోడ్లపై రాకుండా పలు సూచనలు సలహాలిస్తూ ప్రజలు సహకరించాలని పంచాయతీ కార్యదర్శి మీర్జావలి కోరారు. గ్రామంలో ప్రతిరోజు 14వ వార్డులో సమస్యల గుర్తించి సమస్యలు పరిష్కారానికి గ్రామపంచాయతీ సర్పంచ్ సహకారంతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో ఇంటి పన్ను చెల్లించి సిబ్బంది నుండి రశీదులు తీసుకోవాలని రశీదు లేని పక్షంలో తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామావతుకోటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావును గెలిపించాలి

గన్నవరంలో మాట్లాడుతున్న
సిఐటియు నాయకులు నరసింహారావు

ప్రజాశక్తి-గన్నవరం: ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కెఎస్ లక్ష్మణరావును గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగ యువతపై ఉందని పలు ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సిఐటియు కార్యాలయంలో లక్ష్మణరావు గెలుపు కోసం పలు ప్రజా సంఘాల నాయకులతో సమావేశం జరిగింది. సిఐటియు నాయకులు వై.నరసింహారావు మాట్లాడుతూ ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం లేదన్నారు. డీఎస్సీ పరీక్ష పెట్టి అర్హులకు ఉద్యోగాలు ఇస్తామని పాలకులు మొదటి సంతకం చేశారు కానీ అమలు మరిచారని విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా రాజకీయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం ఏడు మాసాల పాలనలో ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ కాలేదని, దీంతో యువతలో తీవ్ర సంతృప్తి పెరుగుతోందన్నారు. ఉద్యోగుల్లోనూ క్రమక్రమంగా ప్రభుత్వం పట్ల వ్యతిరేకత పెరుగుతుందన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ గెలిస్తేనే యువతకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ నెల 10న జరిగే లక్ష్మణరావు నామినేషన్ కార్యక్రమానికి పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి మరీదు వరప్రసాద్, గన్నవరం మండల ప్రధాన కార్యదర్శి రాజబాబు, యుటిఎఫ్ నాయకులు పి.ప్రసాద్, రవిబాబు, ప్రజా సంఘాల నాయకులు టి.వి.లక్ష్మణ స్వామి, అనుమోలు వెంకటేశ్వరరావు, కె.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి:** కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావును బలపరుస్తూ స్థానిక సిఐటియు కార్యాలయంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు అధ్యక్షతన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాసంఘాల నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు విద్యార్థులు, అంగన్వాడీలు, సామాజిక తరగతులు ఎదుర్కొంటున్న సమస్యలను శాసనమండలిలో ప్రవేశపెట్టి వాటి పరిష్కారానికి కృషి చేసిన ఘనత పిడిఎఫ్ అభ్యర్థులకు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకా రామచంద్రరావు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యద్దనపూడి మధు, యుటిఎఫ్ చల్లపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు ఉప్పల నాంచారయ్య, కమ్మిలి రవీంద్ర, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బండారు కోటేశ్వరరావు, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు చల్లపల్లి గంగాభవాని, మహమ్మద్ కరీముల్లా, నంద్యాల ప్రభు తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ:** అవనిగడ్డ యూటీఎఫ్ కార్యాలయంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు జీవేంద్రరావు అధ్యక్షతన ప్రజా సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.కనకారావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే లక్ష్మణరావును గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ నాయకులు సింహాద్రి శ్రీనివాసరావు, కొండవీటి అశోక్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు అన్నపురెడ్డి నాగమణి తదితరులు పాల్గొన్నారు. **పామర్రు:** పామర్రు సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు చంద్రపాల్ మాట్లాడుతూ శాసనమండలిలో ప్రజా సమస్యలు చర్చకు రావాలంటే లక్ష్మణరావును గెలిపించుకోవాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేంద్ర, మండల ప్రధాన కార్యదర్శి సొంటి అంక రవి, ఓ గంగాధర్, సిఐటియు నాయకులు ఇంటి రాజు, వేము పెదబాబు, ముళ్లపూడి విల్సన్, ఉమారాణి, నాగసావిత్రి తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లిలో...

నీటిఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు : ఎంపిడిఒ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు గ్రామ సర్పంచులు, అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో టీ విజయసారధి కోరారు. గుడ్లవల్లేరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి కొడాలి సురేష్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాలువల ద్వారా వస్తున్న నీటిని గ్రామాల్లోని మంచినీటి చెరువుల్లో నింపుకోవాలని కోరారు. అలాగే చెరువుల్లో మురికి నీరు నిల్వ ఉంటే అవుట్‌లెట్ ద్వారా బయటికి పంపించే చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులు వారి నివేదికలను సభలో వివరించారు. ప్రభుత్వ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల్లో నిర్వహించేటప్పుడు అధికారులు ప్రజాప్రతినిధులకు ముందుగా సమాచారం ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఎంపిడిఒ ఇకపై గ్రామాల్లో నిర్వహించే కార్యక్రమాలను ముందుగానే సర్పంచులకు, ఎంపీటీసీ సభ్యులకు సమాచారం తెలపాలని అధికారులకు ఆదేశించారు. పంచాయతీ సిసి రోడ్డును తీర్మానించిన రహదారి కీ కాకుండా మరొక రోడ్డుకు పంచాయతీరాజ్ ఎఇ నాగేశ్వరరావు నిర్మాణం చేసినట్లు పెంజెండ్ర గ్రామ సర్పంచ్ రేమల్లి తాతబ్బాయ్ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని కట్టవాని చెరువు,కవుతరం, వడ్లమన్నాడు, మామిడి కోళ్ల పాఠశాలల భవన నిర్మాణం ఫీల్లర్స్ స్థాయిలోనే నిలిచిపోవడంపై, పాఠశాల విలీనంపై ఎంఈఓ-2 జి.గోపాలరావును ప్రజాప్రతినిధులు వివరణ కోరారు. ప్రభుత్వం నుంచి ఏ గ్రామాలలో ఏ పాఠశాలల్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని, పాఠశాలకు పాఠశాలకు మధ్య ఎంత దూరము ఉన్నదో నివేదిక పంపించమన్నరని వివరించారు. గుడ్లవల్లేరు గ్రామంలో విద్యాసంస్థలు అధికంగా ఉండటంతో దూర ప్రాంతం నుండి వచ్చే విద్యార్థులు బస్సులు సౌకర్యం తక్కువగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. గుడివాడ నుండి గుడ్లవల్లేరు ఉదయం, సాయంత్రం షటిల్ సర్వీస్ ఆర్టీసీ వారు పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి.లోకరాజు పాల్గొన్నారు.

నేడు వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణోత్సవం

ప్రజాశక్తి-చల్లపల్లి: స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయ 47వ వార్షిక కళ్యాణ మహోత్సవాలు ఈ నెల ఏడో తేదీ అత్యంత వైభవంగా జరగనున్నాయి. చల్లపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కలశ ప్రతిష్ట, అఖండ జ్యోతి, మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ స్వామి వారి కళ్యాణము అనంతరం అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఎనిమిదవ తేదీ సహస్ర నామార్చనలు, శ్రీ స్వామివారి గ్రామ ఊరేగింపు జరుగనున్నాయి. తొలిరోజు రాత్రి బ్రహ్మంగారి కళ్యాణం హరికథ ఏర్పాటు చేశారు.

అన్నదానం

ప్రజాశక్తి-చల్లపల్లి: ఉత్తరపాలెంకు చెందిన వెలగపల్లి వెంకటేశ్వరరావు తండ్రి వెలగపల్లి కృష్ణమూర్తి ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక పార్వతమ్మ తోటలోని ఆదరణ వృద్ధాశ్రమంలో గురువారం అన్నదానం నిర్వహించారు. పది వేల రూపాయల నిత్యావసర సరుకులను నిర్వాహకులకు అందించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఈవోపిఆర్‌డి దాసి సీతారామరాజు, బుల్లా కిషోర్ పాల్గొన్నారు.

ఫెన్సింగ్ పోటీలకు రెహాన్, కీర్తిశ్రీ ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం: జాతీయ స్థాయి ఎస్‌జిఎఫ్ అండర్ 19 ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్‌కు ఇద్దరు క్రీడాకారులు ఎంపికైనట్లు కష్ణా జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి వి. రవి కాంత గురువారం నాడు పత్రికలకు తెలిపారు. ఇటీవల నంద్యాల లో జరిగిన రాష్ట్ర స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య ఫెన్సింగ్ అండర్ 19 పోటీలలో అసమాన క్రీడా నైపుణ్యం ప్రదర్శించిన ఏ రెహాన్ ఇప్పి విభాగం లో పి.కీర్తిశ్రీ ఫోయిల్ విభాగంలో కష్ణా జిల్లా నుండి పాల్గొన్న వీరు ఈ నెల 10 వ తేదీ నుండి 14 వ తేదీ వరకు పాట్నా లో జరుగబోయే జాతీయ స్థాయి ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ప్రాతినిద్యం వహిస్తారని ఆమె తెలిపారు. జట్టు శుక్రవారం 7 వ తేదీ విజయవాడ నుండి బయలు దేరి పాట్నా వెళుతున్నట్లు రవికాంత తెలిపారు. చక్కటి ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన రెహాన్, కీర్తిశ్రీలను వీరికి శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల వ్యాయమ విద్య ఉపాధ్యాయులు ధనియాల నాగరాజును రవికాంత అభినందించారు. కాగా రెహాన్ గన్నవరం వికెఆర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపిసి చదువుతున్నాడు. కీర్తిశ్రీ గన్నవరం హైస్కూల్ ప్లస్‌లో ద్వితీయ సంవత్సరం ఎంపిసి చదువుతుంది.

హారికకు అభినందనలు

ప్రజాశక్తి-గన్నవరం: జాతీయ స్థాయిలో అకౌంట్స్ అత్యుత్తంగా నిర్వహించిన కృష్ణాజిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక ఢిల్లీలో అవార్డు అందుకోవడం పట్ల జడ్పీటీసి ఎలిజబెత్ రాణి అభినందనలు తెలిపారు. చైర్మన్ హారిక అతి చిన్న వయసులో జాతీయ స్థాయిలో అవార్డు పొందడం విశేషమన్నారు. భవిష్యత్‌లో ఇంకా జిల్లాను అభివృద్ధి చేసి మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.

సోలార్ వినియోగంలో సింగలూరు వాసుల ముందడుగు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: సోలార్ విద్యుత్తు వినియోగం చేసుకునేందుకు గుడ్లవల్లేరు మండలంలోని సింగలూరు వాసులు ముందడుగు వేశారు. ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ బండారు శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం కింద సోలార్ విద్యుత్ ప్యానల్ యూనిట్స్ కు సంబంధించిన రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని గ్రామస్తులకు విద్యుత్ అధికారులు సింగలూరులోని రీడింగ్ హాల్లో నిర్వహించారు. సోలార్ విద్యుత్ ఏర్పాట్లకు గ్రామస్తుల నుంచి మంచి స్పందన లభించిందని విద్యుత్ ఏఈ ఎస్ వర కుమార్ తెలిపారు. సింగలూరు గ్రామమంతటా సోలార్ విద్యుత్ ను ఏర్పాటు చేసేందుకు తమ ఉన్నతాధికారులు ఎంసత్యానందం, జీవి శ్రీనివాస్ కషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లైన్మెన్ కే సత్యనారాయణ, ఉప సర్పంచ్ నందం శ్రీనివాసరావు, గ్రామస్తులు నందం చిట్టి, రమణయ్య, అర్జున్ రావు, హనుమంతరావు పైడేశ్వరరావు, నాగ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

సిసి కెమెరాలతో పారిశుధ్య నిర్వహణపై నిఘా : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): తడి పొడి చెత్త వేరు చేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛతహే సేవలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పెడన మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న శానిటేషన్ ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ గోపాలరావుతో కలిసి ఉదయాన్నే క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తడి పొడి చెత్త వేరు చేసే ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తరచూ రహదారులపై చెత్తను కుప్పలుగా వేసే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి వాటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఆయా చెత్తకుప్పలను తొలగించి ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచడంతోపాటు అవసరమైతే

సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిఘా ఉంచాలన్నారు. శుభ్రం చేసినప్పటికీ అదే ప్రాంతంలో తిరిగి చెత్త వేయడంపై తగిన కారణాలను పరిశీలించుకోవాలన్నారు. ఆయా ప్రాంతాల్లో నివసించే వారికి తడి పొడి చెత్త పై అవగాహన లేకపోవడం, మున్సిపల్ అధికారులు సరైన అవగాహన కల్పించకపోవడం కారణం కావచ్చన్నారు. ఎక్కడపడితే అక్కడ విచక్షణారహితంగా డ్రైనేజీలలోను, రహదారులపైన చెత్తను వేసే వారికి శానిటేషన్ సిబ్బంది అవగాహన కల్పించాలని, అయినప్పటికీ వారిలో ఎటువంటి మార్పు లేకపోయినట్లు గుర్తిస్తే చర్యలు తీసుకునేందుకు కూడా వెనుకాడేది లేదనే భయం వారిలో కల్పించాలన్నారు. మనిషి ఆరోగ్యానికి, పర్యావరణ పరిరక్షణకు వీలు కల్పించే స్వచ్ఛత ప్రాధాన్యాన్ని వారికి వివరించాలన్నారు. మనం నివసించే పరిసరాల పరిశుభ్రత లాగే మన పట్టణాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచుకుందామనే భావన వారిలో కల్పించాలని మున్సిపల్ అధికారులు సిబ్బందిని కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు.

కేంద్ర బడ్జెట్ ప్రతులు దహనం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ ప్రతులను గురువారం దహనం చేశారు. తాడిగూడెంలో సిపిఎం మండల కార్యదర్శి తుమ్మల వీరాస్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు మద్దిరెడ్డి మాధవరెడ్డి మాట్లాడుతూ ఎన్‌డిఎ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజావ్యతిరేక బడ్జెట్ అని అన్నారు. ఈ బడ్జెట్‌తో రైతులకు, వ్యవసాయ కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కి నరేంద్ర మోడీ తీరని అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, సిపిఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తన్నీరు

శనగపాడులో నూతన చర్చి ప్రారంభం

ప్రజాశక్తి - వత్సవాయి : ప్రపంచ మానవాళి ఏసుక్రీస్తు మార్గం అని, యేసు లోక రక్షకుడని బైబిల్ అను సారంగా నడుచు కోవాలని సత్ర వర్తనతో మెలగాలని నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరావు అన్నారు. పెనుగంచిప్రోలు మండలంలోని శనగపాడులో నూతనంగా నిర్మించిన సిఐసి చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపిపి సంఘాల అధ్యక్షులు మార్కపుడి గాంధీ, ఎంపీటీసీ లోకేష్, మాజీ సొసైటీ అధ్యక్షులు పారుపల్లి నాగేశ్వరరావు, ఎస్.కె దూదిఖి, జక్కులూరి దేవదాసు, గొర్రెపాటి లక్ష్మీనారాయణ, పట్టణ ప్రచార విభాగ అధ్యక్షులు గోగుల వెంకయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

10న ఆలయంలో బహిరంగ వేలం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని ముక్త్యాల గ్రామంలో గల శ్రీ భవానీ ముక్తేశ్వర దేవస్థానం, శ్రీ చెన్నకేశవ దేవస్థానంలో వేలం నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. మహా శివరాత్రి-2025 సందర్భంగా 24 నుండి 28 వరకు కార్తీక మాసం-2025 నెల కాలపరిమితికి గానూ లడ్డు, పటికబెల్లం ప్రసాదం విక్రయం చేసుకొను లైసెన్సుకు ఈ నెల 10న దేవస్థాన ప్రాంగణంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలవారు రూ.10వేలు ధరావత్తు చెల్లించి సదరు వేలంపాటలో పాల్గొనవచ్చని దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వి.ఎల్.ఇందిరాదత్తు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు. వేలం పాట అనంతరం హెచ్చుపాట సొమ్ము మొత్తం వెంటనే చెల్లించాలని కోరారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

ప్రజాశక్తి -వత్సవాయి : మున్నేరు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను ఒక ఎక్స్‌వేటర్, స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు వత్సవాయి ఎస్ఐ ఉమామహేశ్వరరావు తెలిపారు. ఇసుకకు ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ ద్వారా అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారన్న విషయం తెలుసుకొని దాడి చేసి వాటిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

విద్యార్థులకు క్రీడా పరికరాలు అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని ధర్మవరప్పాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న పర్చా లక్ష్మణరావు తాను పనిచేస్తున్న ధర్మవరప్పాడు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు రూ.5వేలు విలువచేసే రంగు రంగుల బంతుల క్రీడా పరికరాలను మండల విద్యాశాఖాధికారి ఎల్.చిట్టిబాబు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ చిట్టిబాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఆటపాటలతో పాటు చదువులలో కూడా ప్రావీణ్యం సాధించాలని విద్యార్థులకు క్రీడా పరికరాలను అందజేసిన ఉపాధ్యాయుడు పర్చా.లక్ష్మణరావును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కసుకుర్తి

మంగతాయమ్మ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు టీవీ సుజాత, ఆరోగ్య మేరి, దయామణి, కృష్ణవేణి పాల్గొన్నారు.

స్కూల్ వ్యాన్ డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : స్కూల్ పిల్లల వాహనాలు నడిపే బస్సుల డ్రైవర్లు భద్రత నియమాలను పాటించాలని అలా పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎంవి.నారాయణరాజు అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల్లోని ప్రైవేట్ పాఠశాలల బస్సు డ్రైవర్లతో పట్టణంలోని ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవిఐ.నారాయణరాజు మాట్లాడుతూ స్కూలు పిల్లలతో బస్సులు నడిపే డ్రైవర్లు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. స్కూలు పిల్లలు ప్రయాణించే బస్సుల కండిషన్‌పై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కాలం తీరిన బస్సులతో స్కూలు

మాట్లాడుతున్న మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ నారాయణరాజు

పిల్లలను తరలించకూడదని భద్రతా ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ జయచంద్ర, డ్రైవర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటు బాధితులకు సిహెచ్‌సిల్లో అత్యవసర వైద్యం

ప్రజాశక్తి - మైలవరం, జగ్గయ్యపేట, తిరువూరు : గుండెపోటు బాధితులకు సిహెచ్‌సిలో అత్యవసర వైద్యం అందజేయనున్నట్లు మైలవరం సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ వి.జయప్రకాష్, జగ్గయ్యపేట హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ తిరువూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (ప్రభుత్వాసుపత్రి) సూ పరిండెంట్ డాక్టర్ గార్గేయ అన్నారు. మైలవరం, తిరువూరు, జగ్గయ్యపేట సిహెచ్‌సిల్లో సంబంధిత వైద్యులు మాట్లాడారు. మైలవరంలో గుండె వ్యాధికి సంబంధించి గురువారం కరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండెపోటు అనేది ఎవరికైనా ఎప్పుడైనా రావచ్చని దానిని గుర్తించి చికిత్స అందించే లోపే చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఇది గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రాణాలు కోల్పోతున్న వారిని కాపాడాలని ఉద్దేశంతో డిస్టిక్ ఏరియా, సిహెచ్‌సిలలో టెనెక్టెప్లేస్ అనే ఇంజక్షన్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు. ఎడమ

మైలవరంలో మాట్లాడుతున్న డాక్టర్

జగ్గయ్యపేటలో అవగాహన కల్పిస్తున్న వైద్య బృందం

చాతి నొప్పి, ఆకస్మిక ఆయాసం, గుండె దడ, స్పృహకోల్పోవడం వంటి లక్షణాలు ఉంటే గుండె నొప్పి కావచ్చని, గుండెపోటు నిర్ధారణ అయితే రూ.45 వేల విలువ గల ఇంజక్షన్ ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. దీనివల్ల గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయే వారిని కాపాడవచ్చన్నారు. మైలవరం ప్రభుత్వాసుపత్రిలో ఉన్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, స్థానికులు, రోగులు పాల్గొన్నారు.

తిరువూరులో అవగాహన కల్పిస్తున్న వైద్య బృందం

సదరం రీ వెరిఫికేషన్‌కు వెళ్లి వస్తూ వ్యక్తి మృతి

ప్రజాశక్తి - మైలవరం : సదరం రీ వెరిఫికేషన్‌కు వెళ్లి వస్తూ గుర్తుతెలియని వాహనం ఢీకొనటంతో ఒకరు మృతి చెందిన సంఘటన గురువారం మైలవరం దర్గా సమీపంలో జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం అంగవైకల్యం కలిగిన వారు ప్రతినెల పింఛన్లు తీసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం ఇటీవల వికలాంగుల సర్టిఫికెట్లను రీ వెరిఫికేషన్ చేయాలని కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగా ఏ కొండూరు మండలం పోలిశెట్టిపాడు గ్రామానికి చెందిన ఆళ్ల వెంకటేశ్వరరావు (48) మూగ, ముళ్ళపాటి అన్వేష్ (12) కళ్ళు (కనిపించవు, మూగ,) కంభంపాటి కృష్ణకుమారి (38 మూగ) ముళ్ళపాటి లలిత కుమారి (32) ముళ్ళపాటి దుర్గారావు (40)లు విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న రీ వెరిఫికేషన్ క్యాంపునకు తమ కుమారుడు అన్వేష్‌కు తోడుగా తండ్రి దుర్గారావు తల్లి లలిత కుమారి దుర్గారావు ఆటోలో వెళ్లారు. వెరిఫికేషన్ అనంతరం తిరుగు ప్రయాణంలో దర్గా సమీపంలో ఆటోను గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ఈ ఘటనలో ఆళ్ల వెంకటేశ్వరరావు సంఘటనా స్థలంలోనే దుర్మరణం చెందాడు. అన్వేష్ తలకు తీవ్ర గాయమైంది. మిగతా వారికి స్వల్ప గాయాలయ్యాయి. క్షత గాత్రులను ఆటోలో మైలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం అన్వేష్‌ను మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. పోలీసులుకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతున్న అన్వేష్

62 మందికి వెరిఫికేషన్

మైలవరం ప్రభుత్వాసుపత్రిలో గురువారం నిర్వహించిన సదరం రీ వేరిఫికేషన్ శిబిరానికి 62 మంది హాజరైనట్లు మైలవరం ప్రభుత్వాసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జయప్రకాష్ తెలిపారు. ప్రతి వారంలో మూడు రోజులు పాటు ఈ శిబిరం కొనసాగుతుందన్నారు. డాక్టర్ ఆళ్ల హరీష్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు.

మృతుడు వెంకటేశ్వరరావు

నేటి నుండి తిరు కళ్యాణ మహోత్సవాలు

ప్రజాశక్తి - మైలవరం : ద్వారకా తిరుమల దేవస్థానం దత్తత దేవాలయం అయిన మైలవరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 7వ తేదీ నుండి 14 వరకు తిరు కళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ద్వారకాతిరుమల దేవస్థానం చైర్మన్ ఎస్.వి.సుధాకర్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.7వ తేదీ ఉదయం స్వామివారిని పెండ్లి కుమారునిగా అమ్మవారిని పెండ్లి కుమార్తెగా, 8న అంకురార్పణ ధ్వజారోహణ స్వామి గ్రామోత్సవం, 9 గజవాహనం, 10 సశేష వాహనంపై గ్రామోత్సవం, 11న స్వామివారి తిరు కళ్యాణ మహోత్సవం అనంతరం గరుడ వాహనంపై గ్రామోత్సవం, 12న రథోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

22న మిక్ ఫెస్ట్ 2025

ప్రజాశక్తి - కంచికచర్ల : స్థానిక మిక్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ వార్షికోత్సవం మిక్ ఫెస్ట్ 2025ను ఈనెల 22న నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. టి.వంశీ కిరణ్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మిక్ విద్యార్థులకు పలు రకాల ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం గోడ పత్రిక విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిఇఒ పాండురంగారావు, మేనేజ్‌మెంట్ మెంబర్ ఎం.సుహాస్, ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వంశీ కిరణ్, మిక్‌ఫెస్ట్ 2025 కో ఆర్డినేటర్‌లు సిహెచ్.విజయకుమార్, డి.వరుణ్ ప్రసాద్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

డబ్ల్యూసిఆర్‌లో రాంప్రసాద్‌కి స్థానం

ప్రజాశక్తి - విస్సన్నపేట : ప్రపంచ వినియోగదారుల హక్కుల (డబ్ల్యుసిఆర్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ హైదరాబాద్ జాతీయ కార్యాలయంలో డబ్ల్యుసిఆర్ జాతీయ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ గురువారం ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రపంచ వినియోగ దారుల హక్కుల చైర్మన్‌గా నాగిరెడ్డి వీరవెంకట సత్యనారాయణ అని, డిప్యుటీ చైర్మన్స్‌గా పిచిక బుల్లి రాజును, పసుపులేటి రాంప్రసాద్, గని పట్టాభి రామయ్యను తదితర కార్యవర్గాన్ని ప్రకటించారు.

ఫోన్ చోరీ

ప్రజాశక్తి - వత్సవాయి : పడిపోయినట్లు నటించి ఓ వ్యక్తి ఫోన్ చోరీకి పాల్పడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం... పెనుగంచిప్రోలులో ఆ గ్రామానికి చెందిన దివ్వల మల్లేశ్వరరావు ఇంటిముందు అరుగుపై కూర్చుని ఉన్నారు. అటుగా ద్విచక్ర వాహనంపై వచ్చిన యువకుడు మల్లేశ్వరరావు వద్దకు రాగానే రోడ్డుపై పడిపోయినట్లు నటించాడు. అతనికి సహాయం చేద్దామని మల్లేశ్వరరావు వెళ్లేసరికి, మరొక కుర్రాడు సాయం చేసేందుకు వచ్చాడు. పడిపోయిన వ్యక్తిని లేపగా వారు వెళ్లిపోయిన తర్వాత మల్లేశ్వరరావు జేబులో చూసుకోగా ఫోన్ కనిపించలేదు. స్థానికంగా ఉన్న దుకాణాల్లోని సిసి టివి ఆధారంగా దొంగలు బైకిస్టులే అని తెలియడంతో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ : ఆదాయ సృష్టి ఆర్థిక స్వావలంబనతో మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగటంతోపాటు పదిమందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గొల్లపూడిలోని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో గురువారం నిర్వహించిన స్వయం సహాయక బందాల జిల్లా సమాఖ్య సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పేదరికాన్ని రూపుమాపేందుకు, మహిళలను ఆర్థికసాధికారత దిశగా నడిపించి వారు స్వయం సమృద్ధిని సాధించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. స్వయం సహాయక బందాల మహిళలు కుటుంబాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు వీలుగా ఆర్థికంగా ఎదిగేందుకు కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. అందుబాటులోఉన్న పథకాలను సద్వినియోగం చేసుకొనేలా మహిళలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు స్వయం ఉపాధి కల్పించేలా స్వయం సహాయక సంఘాల మండల జిల్లా సమాఖ్య సభ్యులకు చేతివత్తుల్లో శిక్షణ అందించడంతోపాటు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, స్టాండప్ ఇండియా తదితరాలను ఉపయోగించుకొని ఆసక్తి ఉన్న యూనిట్‌ను ఏర్పాటుచేసి క్రమశిక్షణతో వ్యాపారం చేస్తూ ఆర్థికంగా ఎదగాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈఏడాది 10 వేల యూనిట్ల ఏర్పాటు దిశగా అడుగులేస్తున్నామని తెలిపారు. వీటిలో దాదాపు 5 వేల యూనిట్లు సెర్ప్-డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా ఏర్పాటు జరిగేలా మహిళలను ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. బ్యాంకు రుణాలు పొందే విధానం, వ్యాపారాలను విజయవంతంగా నిర్వహించుకోవడం, శిక్షణ ఇవ్వడం ద్వారా పారిశ్రామికవేత్తలుగా ఎదిగి మహిళా శక్తిని నిరూపించుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. ఈసమావేశంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కల్పన, ఎన్ఐఆర్డీ ప్రతినిధి మురళి, మండల జిల్లా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఐదు నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి-గుంటూరు

కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు గురువారం ఐదు నామినేషన్లు దాఖలు అయ్యాయి. కలెక్టరేట్‌లో నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మికి నామినేషన్ పత్రాలను అందచేశారు. ఎన్‌టిఆర్ జిల్లా విసన్నపేట మండలం, కొండపర్వ గ్రామానికి చెందిన బొట్ల శివసత్యనారాయణ నామినేషన్ వేశారు. అదే విధంగా రేపల్లెకు చెందిన గునుకుల వెంకటేశ్వర్లు, అచ్చంపేట మండలం, చామర్రు గ్రామానికి చెందిన గౌతుకట్ల అంకమ్మరావు, ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల కు చెందిన గుడిసె రాంబాబు, రెంటచింతల గ్రామానికి చెందిన డేగల సైదారాజు నామినేషన్ వేశారు. దీంతో ఇప్పటి వరకూ మొత్తం 10 నామినేషన్లు దాఖలు అయ్యాయి.

వైభవంగా తెప్పోత్సవం

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవిలో కొలువైయున్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల రెండవ తారీకు నుండి అత్యంత వైభవంగా జరుపబడుతున్నాయి. కార్యక్రమాలలో భాగంగా 5వ రోజు గురువారం రాత్రి స్వామివారి ఆలయానికి ఈశాన్య దిశాగా ఉన్న పుష్కరిణిలో ఆలయ చరిత్రలో ప్రథమంగా తెప్పోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆధ్వర్యంలో

బ్రహ్మశ్రీ కొమ్మూరి ఫణి కుమార్ శర్మ, ఆలయ ప్రధానార్చకులు ముద్దు పవన్ కుమార్ శర్మ, ఘనపాటి నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్య శర్మలతో పాటు ఆలయ పూజారుల వేదమంత్రాల నడుమ కన్నుల పండుగగా తెప్పోత్సవాన్ని నిర్వహించారు. అవనిగడ్డ డిఎస్పి తాళ్లూరి విద్య శ్రీ ఆధ్వర్యంలో చల్లపల్లి సిఐ ఈశ్వరరావు పర్యవేక్షణలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. యాత్రికులకు అసౌకర్యం కలగకుండా దాసరి శ్రీరామవరప్రసాదరావు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

ఫ్లోరాలో సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-ఉయ్యూరు: విద్యార్థుల తెలివి తేటలు, సజనాత్మకతకు సైన్స్ ప్రదర్శన ఎంతగానో ఉపయోగపడుతుందని ఉయ్యూరు ఆర్డీఓ బిఎన్ హేలా షారోన్ అన్నారు. ఫ్లోరా ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో సైన్స్ ప్రదర్శనను గురువారం ఆర్డీఓ, డీవైఈఓ ఐ పద్మారాణి ప్రారంభించా రు. ఈసందర్భంగా విద్యా ర్థులు ప్రదర్శించిన వివిధ ప్రాజెక్టను ఆసక్తిగా తిలకించి వాటిగురించి విద్యార్థులను ప్రశ్నించారు. విదార్థులు ప్రదర్శించిన వాటికి సంబంధిం చిన వివరాలు తెలుసుకు న్నారు. చిన్ననాటినుంచి సైన్సై ఆసక్తి పెంచుకుని శాస్త్రవేత్త బిలు, ఇంజనీర్లుగా ఎదిగి పేరు ప్రఖ్యాతులు గడించాలన్నారు. కలలు కనండి వాటిని సార్థకం చేసుకోండి అన్న మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వ్యాఖ్యలను గుర్తుచేసి అం తటివారిగా ఎదగాలని ఆర్డీఓ సూ చించారు. డీవైఈఓ పద్మారాణి మాట్లాడుతూ నేటి సమాజానికి సైన్స్ ఆవశ్యకత తెలియచేసేలా వివిధ ప్రదర్శనలు ఉన్నాయన్నారు. సైన్స్ ప్రదర్శనలు మరిన్ని నిర్వహించి వారిలో దాగిఉన్న సృజనాత్మకతను పెంపొందించాలని ఎంఈఓ సుధారాణి అన్నారు.

నులి పురుగుల మందు పంపిణీ

ప్రజాశక్తి-నాగాయలంక: మండల ప్రజాపరిషత్ నాగాయలంక కార్యాలయంలో నేషనల్ డి వార్మింగ్ డే సందర్భంగా నాగాయలంక మండల పరిధిలోని ప్రభుత్వ వైద్య శాలలకు నులి పురుగుల మందు బిల్లలు గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల విద్యాశాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు. **ఉయ్యూరు:** పాఠశాలల్లో పిల్లల అందరికి నులిపురుగుల నివారణకు మందులు పంపిణీ చేయాలని ఎంపీడీఓ జీఎస్‌వి శేషగిరిరావు అన్నారు. మండలపరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్న త పాఠశాలల్లో విద్యార్థులకు పంపిణీచేసే నిమిత్తం ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గురువారం నులిపురుగుల మాత్రలు అందచేశారు. కార్యాల య ఏఓ ఎల్ శివశంకర్, ఆరోగ్య శాఖ సూపర్వైజర్లు కంతేటి శ్రీనివాస్, కొలుసు శ్రీని వాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌పిఎస్ ఖోఖో క్రీడాకారుల విజయం

ప్రజాశక్తి-గుడివాడ : 84వ గ్రిగ్ మెమోరియల్ సెంట్రల్ జోన్ ఆటల పోటీలు ఈనెల 4,5 తేదీల్లో ఘంటసాల మండలంలోని గోగినేనిపాలెంలో జరిగిన ఖో-ఖో పోటీలలో ఎస్‌పిఎస్ ముస్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఖోఖో సీనియర్స్, జూనియర్స్ విభాగంలో విజేతలుగా నిలవడం అభినందనీయమని ఖోఖో సంఘ అధ్యక్ష కార్యదర్శులు యలవర్తి శ్రీనివాసరావు, మద్దినేని సత్యప్రసాద్‌లు అన్నారు.

గురువారం ఎస్‌పిఎస్ ముస్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులను అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఖోఖో సంఘ అధ్యక్ష కార్యదర్శులు యలవర్తి శ్రీనివాస్, మద్దినేని సత్య ప్రసాద్‌లు మాట్లాడుతూ ఈ గ్రిగ్ మెమోరియల్ ఆటల పోటీలలో దాదాపుగా 24 సార్లు విజేతలుగా నిలవడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ డివిజనల్ అధికారిని ఐ.పద్మారాణి, డిసిబి కార్యదర్శి ఎస్‌కె. జాన్‌సాహెబ్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు వేములపల్లి రూన్సీలక్ష్మీ, పిఇటి మడకా ప్రసాద్ పాల్గొన్నారు.

శిక్షణను ఎఆర్ సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కృష్ణాజిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్) సిబ్బందికి రెండు వారాల పాటు ఇచ్చే యాన్యువల్ మొబలైజేషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు సూచించారు. ఏఆర్ సిబ్బంది యాన్యువల్ మొబలైజేషన్ శిక్షణను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యాన్యూవల్ మొబలైజేషన్ శిక్షణ అనేది ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్) పోలీస్ సిబ్బందికి ప్రతి సంవత్సరం నిర్వహించే ఒక ప్రత్యేక శిక్షణా కార్యక్రమం అని ఇందులో పోలీసుల సామర్థ్యాలను మెరుగుపరచడం, ఆధునిక ఆయుధాల వినియోగంపై అవగాహన కల్పించడం, క్రమశిక్షణను బలోపేతం చేయడం, ప్రాథమిక ఆరోగ్య సంరక్షణపై దృష్టి పెట్టడం మొదలైన అంశాలపై ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణలో జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీ బి. సత్యనారాయణ పాల్గొని, సిబ్బందికి ఏకే-47 ఆయుధం గురించి పూర్తి వివరాలు అందించారు. ఆయుధాన్ని సమయోచితంగా ఉపయోగించే విధానం, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన మెళకువలు, సంరక్షణ పద్ధతులు తెలియజేశారు. మొబలైజేషన్ లో భాగంగా సిబ్బందికి అన్ని ఆయుధాలపై ప్రత్యేక శిక్షణ అందించబడిందన్నారు. అదేవిధంగా ఆయుధాల నిర్మాణం, వాటి పనితీరు, శత్రువుపై దాడి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మొదలైన అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి కె. వేంకటేశ్వర రావు ఆర్ఎస్ఐ శంకర్ ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు భాషా వికాస సమితికి ప్రశంసలు

ప్రజాశక్తి-గుడివాడ : తెలుగు భాషా వికాస సమితి సమన్వయకర్త డిఆర్‌బి ప్రసాద్ ఆధ్వర్యంలో గత రెండు దశాబ్దాలకు పైగా భాషాభివృద్ధికి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని గిడుగు వెంకట రామమూర్తి పంతులు మునిమనవడు గిడుగు వెంకట నాగేశ్వరావు అభినందించారు. గురువారం హైదరాబాద్‌లో డిఆర్‌బి ప్రసాద్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన తెలుగు భాషా వికాస సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను రామ్మూర్తి పంతులు పేరిట 2010 నుండి పురస్కారాలు అందిస్తున్నందుకు అభినందించారు.ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ తమ ముత్తాత పేరిట క్రమం తప్పకుండా జయంతి నిర్వహించి పురస్కారాలు



అందజేయడం పట్ల సమన్వయకర్త డిఆర్‌బి ప్రసాద్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం భాషా తపస్వి గిడుగు అన్న పుస్తకాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ శివసాయిరామ్, కాపవరపు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

గొప్ప నాయకులు ఆంజనేయులు : రావి

ప్రజాశక్తి-గుడివాడ : పుప్పాల ఆంజనేయులు చేసిన రాజకీయ పోరాటాలు ఎంతో మంది యువతకు ఆదర్శం కావాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక పాటిమీద పుప్పాల ఆంజనేయులు 11వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీలు), జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్లు గోకరకొండ బలరాం, సానా భోగేశ్వరరావు, జోగా సూర్య ప్రకాశరావు, టిడిపి నాయకులు పండ్రాజు సాంబశివరావు, సుంకర గాంధీ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి గుండెపోటు చికిత్స

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో గుండెపోటుకు చికిత్స అందుబాటులో ఉందని వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ ఎంజై కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ చాతి నొప్పి వచ్చినప్పుడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఈసీజీ తీసి విజయవాడ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ గుండె వైద్యుల సూచనల మేరకు అవసరమైన వారికి రక్తనాళాలలో గడ్డ కట్టిన రక్తమును కరిగించేందుకు మొదటి గంటలోనే కెనో 50 ప్లస్ ఇంజక్షన్ ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. అనంతరం విజయవాడ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లోకి హాస్పిటల్ లో గుండె విభాగానికి ప్రత్యేకమైన అంబులెన్స్‌లో తరలించడం జరుగుతుందన్నారు. ఈ సదుపాయాన్ని అవనిగడ్డ పరిసర ప్రాంత ప్రజలందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు.



ప్రజాశక్తి-గుడివాడ

ఆర్‌కె వారియర్స్ రక్తదానం

స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గురువారం పట్టణానికి చెందిన శ్యామల అనే మహిళ శస్త్ర చికిత్స నిమిత్తం రక్తం అవసరమవడంతో ఆర్కే వారియర్స్‌ని సంప్రదించగా వెంటనే స్పందించి రక్తదానం చేసి మానవత్వం చాటినట్లు బిజెపి పట్టణాధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ(ఆర్‌కె) అన్నారు. రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అనే ఆలోచనతో పట్టణంలో అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసి ప్రాణాలు కాపాడడం జరుగుతుందన్నారు. శ్యామల అనే నిండు గర్భిణీ శస్త్ర చికిత్స నిమిత్తం రక్తం అవసరం అవడంతో మా సభ్యులు కరుణ్ స్పందించి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడడం జరిగిందన్నారు. చాలా మంది రక్తదానం ఇవ్వాలంటే లేని పోని అపోహలు పెట్టుకొని రక్తదానం చేయడానికి బయపడుతున్నారని అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తం ఇవ్వడంతో కొత్త రక్తం ఏర్పడి ఆరోగ్యంగా ఉంటారన్నారు, మనకి తల్లి జన్మనిస్తే రక్తదాత పునర్జన్మనిస్తారని దయచేసి యువత ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని కోరారు, ఈ కార్యక్రమంలో గాదె చరణ్, లంక రాంబాబు, శ్యాం బాబాయ్ ఫ్రెండ్ సర్కిల్, ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.

అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి వత్సవాయి : పాఠశాల అభివృద్ధికి కానీ గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం గానీ లేదా ప్రజల భాగస్వామ్యం ఉంటే సాధించవచ్చు అని మండల అభివృద్ధి అధికారి నంబూరి రాంబాబు అన్నారు. మండల కేంద్రమైన వత్సవాయిలో జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రముఖ ఎన్నారై, ఆ గ్రామ పూర్వ విద్యార్థి చిరుమామిళ్ల రాంబాబు పాఠశాల ఆఫీస్ అవసరాల కోసం రూ.65 వేల విలువ గల కంప్యూటర్‌ను అందజేశారు. ఆ పాఠశాల విద్యార్థి గోపి అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్యం నిమిత్తం రూ.5వేలు అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు చిరుమామిళ్ల రాంబాబును అభినందించారు. ఈ కార్యక్రమంలో కొంగర వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు సామినేని శ్రీనివాసరావు, జలాల్, కాకాని శ్రీనివాసరావు, పిటి బాబురావు, పులి భువనేష్, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - వత్సవాయి : సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఏవో రామ సుబ్బారెడ్డి అన్నారు. పెనుగంచిప్రోలు మండల కేంద్రమైన వ్యవసాయ శాఖ కార్యాలయంలో అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తమకు కావలసిన సమాచారాన్ని అర్జీ రూపంలో రాబట్టుకోవచ్చని అన్నారు. అర్జీని ప్రతి డిపార్ట్మెంట్లో ఉండే సమాచార అధికారికి ఇస్తే 30 రోజుల్లో పెట్టుకోవచ్చని తెలిపారు. ఒకవేళ పొందలేకపోతే సంబంధిత సమాచార అధికారి ద్వారా మరలా సమాచారాన్ని కోరవచ్చని తెలిపారు. ఎఇ ఒ గోపి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపులకు గడువు పెంపు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : గీత కులాలకు కేటాయించిన మద్యం షాపులకు దరఖాస్తు చేసుకోవటానికి ఈ నెల 8 వరకు గడువు పొడిగించినట్లు జగ్గయ్యపేట ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ గురవయ్య తెలిపారు. ఈ షాపులకు ఈనెల 10న గొల్లపూడిలోని బీసీ భవన్‌లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో డ్రా తీయనున్నట్లు తెలిపారు.

20 మందికి జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనా నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో గురువారం 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 20 కేసుల్లో వారిని కోర్టులో ప్రవేశపెట్టగా ఒక్కొక్కరికీ రూ.15వేలు చొప్పున జరిమానా విధించారు.

పోచంపల్లి గ్రామ సందర్శన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పంచాయతీల పరిశీలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని పోచంపల్లి గ్రామ పంచాయతీని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.నితిన్ పర్యటించారు. గ్రామ పంచాయతీలో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో కూలీలతో కొలతలు, పరిమాణాల గురించి వివరించారు.

బాల్యమిత్రుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు పూర్వ విద్యార్థుల సంఘ సభ్యులు కలిసి చదువుకుని అనారోగ్యంతో బాధపడుతున్న తన బాల్యమిత్రునికి ఆర్థిక సహాయం అందజేసి ఏ కష్టం వచ్చినా మేమున్నామంటూ భరోసా ఇచ్చారు. తిరువూరు అశోక్ నగర్ ప్రాంతానికి చెందిన షేక్ నబీ తీవ్ర అనారోగ్యంతో మంచానికి పరిమితం అవటం, కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా లేక ఆసుపత్రికి వెళ్లలేని పరిస్థితి. విషయం తెలుసుకున్న తమ బాల్య మిత్రులైన పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు గురువారం వైద్య ఖర్చులు నిమిత్తం నబీకి రూ.1.44,000 లక్షలు అందజేశారు.

7వ రోజుకు నవదిన ప్రార్థనలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : దేవుని తల్లి అయిన మరియమాత తన కుమారుడైన యేసుప్రభువు పట్ల వినయ విధేయతలతో మెలిగిందని ఈదులగూడెం విచారణకర్తలు రెవ. ఫాదర్ కూచిపూడి ప్రశాంత్ తెలిపారు. గుణదల మాత మహోత్సవాల నవదిన ప్రార్థనల్లో భాగంగా గురువారం సాయంత్రం జరిగిన 7వ రోజు నవదిన ప్రార్థనలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన భక్తులకు సందేశమిస్తూ లూర్దుమాత భక్తులను తన అనుంగ బిడ్డలుగా అక్కున చేర్చుకొని ఆపద సమయంలో రక్షణగా వుంటుందని అన్నారు. మరియమాత నిష్కళంక మాతగా భక్తులచేత కొనియాడబడుతోందని చెప్పారు. మరియతల్లి ఫ్రాన్సు దేశంలో లూర్దుమాతగా, నాగపట్నంలో వేళాంకణీ మాతగా ఇంకా వివిధ ప్రాంతాలలో మరియమాత భక్తులకు దర్శనమిచ్చి పలుపేర్లతో భక్తులచేత నీరాజనాలు అందుకుంటుందని పేర్కొన్నారు. విజయవాడ కతోలిక పీఠం మోన్సిన్యోర్ రెవ. ఫాదర్ మువ్వల ప్రసాద్, పుణ్యక్షేత్రం రెక్టర్ యేలేటి విలియం జయరాజు మాట్లాడుతూ ఈ నెల 9వ తేది నుండి ప్రారంభం కానున్న ఉత్సవాలకు సర్వం సిద్ధం చేస్తున్నామని అన్నారు. అంతకుముందు పుణ్యక్షేత్ర ప్రధాన చర్చి నుండి ముఖ్యఅతిథి ఫాదర్ కూచిపూడి ప్రశాంత్ తదితర గురువులు దివ్యసత్ప్రసాద ఆరాధనతో కొండపైకి చేరుకున్నారన్నారు. అనంతరం గురువులు 'సమిష్టి దివ్యపూజ' సమర్పించారు. సత్యనారాయణపురం, కొండపావులూరు, వేల్పూరు తదితర విచారణల నుండి వచ్చిన భక్తులు యువతీ, యువకుల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో వికార్ జనరల్ ఫాదర్ యం. గాబ్రియేలు, ఎడ్యుకేషన్ డస్క్ డైరెక్టర్ ఫాదర్ కొలకాని మరియన్న, సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్ రాజు, పాటర్ మేళ్యం పోసజ్, పాదర

నవదిన ప్రార్థనలో ఫాదర్లు

పి.డి.దమ్ము, తదితర గురువులు, కన్యాస్త్రీలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణ పట్ల సోనూసూద్ ఫౌండేషన్ అవగాహన

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఆరోగ్య సంరక్షణ, సమాజ సంక్షేమం పట్ల తన నిబద్ధతను మరింత పెంచుకుంటున్న షావోమి ఇండియా, ఆరోగ్య సంరక్షణ మద్దతును పెంచేందుకు సూద్ చారిటీ ఫౌండేషన్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుందని సంస్థ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ వరుణ్ మధన్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. వెనుకబడిన జిల్లాల్లో అత్యవసర ప్రతిస్పందన సామర్థ్యాలను పెంపొందించేందుకు, ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు సూద్ చారిటీ ఫౌండేషన్, షావోమి ఇండియా సంయుక్తంగా నాలుగు టైప్ బి (పేషెంట్ ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్) అంబులెన్స్‌లను విరాళంగా ఇచ్చాయని తెలిపారు. రానున్న కాలంలో తమ సంస్థ మరిన్ని సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు.

లిటిల్ ఏంజెల్ హైస్కూల్లో ప్రదర్శన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని లిటిల్ ఏంజిల్ హై స్కూల్‌లో గురువారం ఫ్రీ ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులచే విద్యా సంబంధ విషయాల్లో ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు అన్ని సబ్జెక్టుల్లో వారిలో ఉన్న నైపుణ్యం, ప్రతిభ కృషి పరిజ్ఞానంపై అనేక ప్రదర్శనలు చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రదర్శన కనబరిచిన చిన్నారులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శక్తి సామర్థ్యాలను విద్యార్థులు సద్వినియోగించుకోవాలి

ఒఎన్‌జిసి పూర్వ డైరెక్టర్ పద్మనాభన్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యార్థుల్లో అద్భుత శక్తి సామర్థ్యాలు ఉన్నాయని, వాటిని సకాలంలో వినియోగించి ఉన్నత స్థాయికి వెళ్లాలని ఒఎన్‌జిసి (ఆయిల్ అండ్ నాచురల్ గ్యాస్ కమిషన్) పూర్వ డైరెక్టర్, ఐఐఎం (ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్) ప్రొఫెసర్ కె.ఎం.పద్మనాభన్ అన్నారు. గాంధీనగర్‌లోని శారద కళాశాలలో 'విద్యార్థులు – ఉన్నత అవకాశాలు' అనే అంశంపై గురువారం కళాశాల ఆడిటోరియంలో అవగాహనా సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యా రంగంలో ఎన్నో మార్పులు వస్తున్నాయని వాటికి అనుగుణంగా విద్యార్థులు స్కిల్స్ పెంచుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. విద్యార్థులు అందరిలో అద్భుత సామర్థ్యాలు ఉన్నాయని, ఎవరు తక్కువ కాదని అన్నారు. చదువుతో పాటు అన్ని అంశాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఎవరు నిరుత్సాహ పడొద్దని, గెలుపు ఓటములు సహజమని, ఓటమి విజయానికి చిహ్నం అన్నారు. స్వామి వివేకానందా ఏవిధంగా ఉన్నత స్థానానికి ఎదిగారో

పద్మనాభన్‌కు స్వాగతం పలుకుతున్న కళాశాల యాజమాన్యం

విద్యార్థులకు ఉదాహరణగా వివరించారు. శారద కళాశాల సెక్రటరీ కుందా రామ నారాయణ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులకు పరీక్షల సందర్భంగా వారిలో ఒత్తిడి లేకుండా ఉండేందుకు ప్రముఖ విద్యా వేత్తల సహకారంతో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ట్రెజర్ ఎస్.ఎస్.వి.ప్రసాద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్. శ్రీధర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేశ్వర శర్మ పాల్గొన్నారు.

మైలవరంలో ట్రాఫిక్ కష్టాలు తీరేనా...?

ప్రజాశక్తి - మైలవరం : మైలవరంలో ట్రాఫిక్ కష్టాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. సుమారు 25 వేల జనాభా ఉన్న మైలవరంలో ఇరుకు రోడ్ల వల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. విజయవాడ చత్తీస్‌ఘడ్ జాతీయ రహదారికి అనుసంధానంగా మైలవరం మెయిన్ రోడ్డు ఉంది. నూజివీడు, రెడ్డిగూడెం, విజయవాడ, తిరువూరు, ఆగిరిపల్లి, ఇబ్రహీంపట్నం, భద్రాచలం, కొత్తగూడెం బస్సులతోపాటు వందలాది వాహనాలు ఈ రోడ్డు మీదగా రాకపోకలు సాగిస్తుంటాయి. మైలవరం పట్టణంలో పలు విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు వాణిజ్య సంస్థలు ఏర్పాటుతో వాహనాల రద్దీ పెరిగింది. ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుంచి బోసు బొమ్మ సెంటర్, నూజివీడు రోడ్డులో ట్రాఫిక్ స్తంభిస్తుంది. ఈ రోడ్డులో ఎక్కడ పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో దుకాణాల ఎదుట సైకిళ్లు, ఆటోలు, మోటార్ సైకిళ్ళు, పార్సిల్ లారీలను రోడ్లపైనే నిలపడంతో ఉదయం సాయంత్రం వేళల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుంది. మరి కొంతమంది షాపులు వాళ్ళు పార్కింగ్ స్థలం లేకపోయినా మరొకరికి అద్దెలకు ఇవ్వటంతో ప్రధాన రహదారిని ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దీంతో ఎదురెదురుగా వాహనాలు వచ్చేటప్పుడు తప్పుకోవటానికి కూడా ఇబ్బందిగా ఉందని పలువురు వాపోతున్నారు. గతంలో తప్పుకునే మార్గం లేకపోవడంతో ఒక విద్యార్థి మరణించిన విషయం విధితమే.



మైలవరం సెంటర్లో అస్తవ్యస్తంగా నిలిచిన ట్రాఫిక్

రోజు రోజుకూ పెరుగుతున్న వాహనాలు

ఉమ్మడి రాష్ట్రం నుండి ఏపీ విడిపోయి అమరావతి రాజధానిగా ఏర్పాటు కావడంతో పాటు రాజధానికి కూత వేటు దూరంలో మైలవరం ఉండటంతో రోజురోజుకు వాహనాల సంఖ్య పెరుగుతుంది. ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేందుకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలను ఎదుర్కొంటున్నారు. అధికారులు మారినప్పుడల్లా హడావుడి చేయటం తప్ప అటు తర్వాత ట్రాఫిక్ నియంత్రణకు తీసుకున్న చర్యలు శూన్యమని పలువురు పేర్కొంటున్నారు. మైలవరం పరిసర ప్రాంతాలకు చెందిన రైతులు, బ్యాంకులకు సంబంధించిన వారు, ఇతరత్రా పనుల కోసం మైలవరం దీంతో ఉదయం సాయంత్రం వేళల్లో అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొందని పలువురు పేర్కొంటున్నారు. గతంలో ఉదయం, సాయంత్రం వేళల్లో మెయిన్‌రోడ్‌లో పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రించేవారు. ప్రధాన కూడలిలో ఒక కానిస్టేబుల్ లౌడ్ స్పీకర్ సహాయంతో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేవారు. అటు తరువాత ఆ విధానానికి పోలీసులు స్వస్తి పలికారు. ప్రస్తుతం పోలీసులు పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఆటోలు, టాటా ఏస్ వాహనాలు, పార్సిల్ లారీలు, రోడ్డుపైనే నిలపడంతో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు తీవ్రమవుతుందని ప్రయాణికులు వాపోతున్నారు. కొంతమంది ఆటోవాలాలు, రహదారిపైనే ప్రయాణికుల కోసం ఆటోలను, బస్సులను నిలపడంతో నడవడానికి కూడా ఇబ్బందిగా ఉందని పలువురు వాపోతున్నారు. పాఠశాలలు, కళాశాలల బస్సులు పెరగటంతో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు తీవ్రమవుతోంది. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.